https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే చాటింపు

సారథ్యంలో

తెలంగాణ దిన పత్రిక



హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 41 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ బుధవారం,నవంబర్,11, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-

416 గ్రామాల్లో భూ రీసర్వే పూర్తి..

భూదార్ నంబర్ల కేటాయింపుపై పొంగులేటి కీలక ఆదేశాలు

హైదరాబాద్, నవంబర్10: భూ రీసర్వే వల్ల చిన్న పొరపాటు కూడా భవిష్యత్తులో భూ వివాదానికి కారణం కాకూడదని అధికారులకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో భూ రీసర్వే పురోగతిపై జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి భూ యజమానికి స్పష్టమైన హక్కులు, కచ్చితమైన హద్దులే లక్ష్యమని పేర్కొన్నారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో భూదార్ నంబర్ల కేటాయింపు వేగవంతం చేయాలని ఆదేశించారు. తరతరాలుగా పరిష్కారం కాని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. అధికారులంతా పారదర్శకత, కచ్చితత్వంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్లను మంత్రి పొంగులేటి కోరారు. తెలంగాణలో ప్రస్తుతం సమగ్ర భూ రీసర్వే వెయ్యి గ్రామాలు దాటిందని గుర్తు చేశారు. ఇప్పటి వరకు 416 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. భూ యజమానుల ప్రయోజనాలకే సర్వేలో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగానే భూ సర్వే ప్రారంభించాలని పేర్కొన్నారు. సర్వే పూర్తయ్యాక భూ యజమానులకు తప్పనిసరిగా



నోటీసులు ఇవ్వాలని తెలిపారు.అభ్యంతరాలు, సూచనల స్వీకరణకు భూ యజమానులకు అవకాశం కల్పించాలని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. అలాగే రైతులకు సర్వే విధానం, అభ్యంతరాల పరిష్కారంపై అవగాహన కల్పించాలని కోరారు. తొలి దశలో 2,720 గ్రామాల్లో ప్రభుత్వం భూ రీసర్వే చేపట్టిన సంగతి తెలిసిందే. 125 ఏళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర భూ సర్వేకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం విదితమే.

19న రూ.5 లక్షల ఇందిరమ్మ బీమా పథకం ప్రారంభం..

మంత్రి వివేక్ కీలక ప్రకటన

సిద్దిపేట జిల్లా, నవంబరు 10: సీఎం రేవంత్‌రెడ్డి రూ.5 లక్షల ఇందిరమ్మ బీమా పథకాన్ని సిద్దిపేట వేదికగా 19వ తేదీన ప్రారంభిస్తారని తెలంగాణ మంత్రి వివేక్ వెంకట్ స్వామి పేర్కొన్నారు. ఈ పథకాన్ని అర్హులకు ఇస్తామని స్పష్టం చేశారు. రూ.20 లక్షల విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌నూ అమలు చేస్తామని తెలిపారు. ఈ నెల 19న సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభ నేపథ్యంలో పట్టణంలో సభ స్థలి కోసం పలు ప్రాంతాలను మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ హైమవతి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పరిశీలించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడారు.తమ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మంత్రి వివేక్ వెంకట్ స్వామి వ్యాఖ్యానించారు. ఈ నెల 19వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి సభను పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సభ కోసం మూడు, నాలుగు స్థలాలు చూశామని.. ఒకటి ఫైనల్ చేశామని వెల్లడించారు. తెలంగాణలో మాదిరిగా పెద్దఎత్తున ఇందిరమ్మ ఇళ్లను ఎక్కడా కట్టలేదని మంత్రి వివేక్ వెంకట్ స్వామి పేర్కొన్నారు. చిలక పచ్చరంగు ఇందిరమ్మ చీరలను సీఎం రేవంత్‌రెడ్డి 19వ తేదీన ఆవిష్కరిస్తారని మంత్రి పొన్నం



ప్రభాకర్ వెల్లడించారు. మూడేళ్లలో ఎన్నికల ముందు చెప్పిన అన్ని పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పుకొచ్చారు. సిద్దిపేట సభ ద్వారా తాము చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు భవిష్యత్తులో అమలు చేసే మరిన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్ర మాలను ముఖ్యమంత్రి ప్రకటిస్తారని అన్నారు. సీఎం సభకు సిద్దిపేట చుట్టూ పక్కల ఉన్న నియోజకవర్గాల ప్రజలు పెద్దసంఖ్యలో హాజరవుతారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

సైబర్ నేరాల అడ్డుకట్టకు నివేదిక ఇవ్వండి..

సోషల్ మీడియా కంపెనీలకు సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ,నవంబర్,10: డిజిటల్ అరెస్టులపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. డిజిటల్ అరెస్టులు, సైబర్ నేరాల విషయంలో సోషల్ మీడియా సంస్థలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు,సైబర్ నేరాల అడ్డుకట్టకు ప్రతిపాదిత చర్యలపై నివేదిక ఇవ్వాలని వాట్సాప్, ఇతర సోషల్ మీడియా సంస్థలను సుప్రీంకోర్టు ఆదేశించింది. డిజిటల్ అరెస్టులపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. డిజిటల్ అరెస్టులు, సైబర్ నేరాల విషయంలో సోషల్ మీడియా సంస్థలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు, సైబర్ నేరాల అడ్డుకట్టకు ప్రతిపాదిత చర్యలపై నివేదిక ఇవ్వాలని వాట్సాప్, ఇతర సోషల్ మీడియా సంస్థలను సుప్రీంకోర్టు ఆదేశించింది. తమ వద్ద ఉన్న సాంకేతిక నివారణ చర్యల వివరాలను ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్‌కి కూడా సమర్పించాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది.

బ్యాంకుల నిర్లక్ష్యం వల్ల ఖాతాదారులు సైబర్ ఫ్రాడ్‌లో డబ్బు పోగొట్టుకుంటే, ఆ నష్టాన్ని సదరు బ్యాంకులే భరించేలా ఆర్‌బీఐ నిబంధనలు తేవాలని ధర్మాసనం తేల్చిచెప్పింది. డిజిటల్ అరెస్ట్ మోసాలపై సుమోటోగా కేసు విచారణ జరిపింది. డిజిటల్ అరెస్టులు, సైబర్ నేరాల కట్టడికి వాట్సాప్‌తో పాటు బ్యాంకులు, పోలీసు విభాగానికి కఠిన సూచనలు చేసింది. ఖాతాదారుల సాధారణ పరిమితికి భిన్నంగా పెద్దమొత్తంలో డబ్బు బదిలీ అవుతుంటే బ్యాంకులు ఎందుకు ఆపడం లేదని ప్రశ్నించింది. సైబర్ మోసాలపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు, దర్యాప్తు పురోగతి నివేదికలను సమర్పించాలని రాష్ట్రాల డీజీపీలకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆర్‌బీఐ కొత్త కేవైసీ మార్గదర్శకాలను స్వయంగా పరిశీలిస్తామని బెంచ్ వెల్లడించింది.

కరవు ప్రభావిత ప్రాంతాల్లో

పంట రుణాలను రీషెడ్యూలింగ్ చేయాలి

రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో మంత్రి తుమ్మల

హైదరాబాద్, నవంబరు 10 : రైతులను ఆదుకునేందుకు బ్యాంకర్లు ప్రత్యేక చొరవ చూపాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు దిశానిర్దేశం చేశారు. కరవు ప్రభావిత ప్రాంతాల్లో పంట రుణాలను రీషెడ్యూలింగ్ చేయాలని ఆజ్ఞాపించారు. మంగళవారం హైదరాబాద్‌లో ప్రత్యేక రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. ప్రజాభవన్‌లో జరిగిన ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఖరీఫ్--2026 కరవు పరిస్థితులపై ప్రత్యేకంగా చర్చించారు. కరవు ప్రభావిత రైతులకు ఉపశమన చర్యలపై బ్యాంకర్లతో సమీక్షించారు. రైతులకు రుణాలు, ఆర్థిక సహకారంపై చర్చించారు. అనంతరం సెప్టెంబర్ 2026 త్రైమాసికానికి 51వ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ, బ్యాంకింగ్ రంగాలకు సంబంధించి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. ఆర్బీఐ నిబంధనల ప్రకారం రుణాల రీస్ట్రక్చరింగ్ చేపట్టాలని సూచించారు. రబీ సీజన్‌కు తక్షణమే పంట రుణాలను మంజూరు చేయాలని ఆదేశించారు. రబీ పంట రుణాల పంపిణీ లక్ష్యం రూ.38,268 కోట్లుగా అంచనా వేశామని అన్నారు. రైతులు బ్యాంకుల చుట్టూ తిరగకుండా బ్యాంకర్లే ముందుకు రావాలని సూచించారు. రాష్ట్రంలో 10 నుంచి 15 లక్షల బోర్లలో నీరు అడుగంటిందని చెప్పుకొచ్చారు. గత ఏడాదితో పోలిస్తే రెట్టింపైన భూగర్భ జలాలు పతనమయ్యాయని వివరించారు. డ్రిప్, స్ప్రింక్లర్ సాగుకు విరివిగా రుణాలు ఇవ్వాలని సూచించారు.

రియాద్‌పై హౌతీల దాడి.. సౌదీలో హై అలర్ట్!

రియాద్: యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారుల దాడితో సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో భద్రతా ఆందోళనలు నెలకొన్నాయి. తాజాగా రియాద్‌ను లక్ష్యంగా చేసుకుని హౌతీలు క్షిపణులు, డ్రోన్లతో దాడికి పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో సౌదీ సివిల్ డిఫెన్స్ అధికారులు అప్రమత్తమై పొంచి ఉన్న ముప్పుపై హెచ్చరిక జారీ చేశారు. సోమవారం రియాద్ వీధుల్లో వాహనాల రాకపోకలు సాధారణంగానే కనిపించినప్పటికీ భద్రతా సంస్థలు అప్రమత్తంగా వ్యవహరించాయి. హౌతీల దాడిని అడ్డుకునేందుకు సౌదీ నేతృత్వంలోని సైనిక కూటమి ప్రయత్నించింది. ఈ క్రమంలో అడ్డుకున్న క్షిపణులు, డ్రోన్ల శకలాలు రియాద్ ఆర్థిక జిల్లాలోని అరాంకో టవర్‌పై పడ్డాయి. దీంతో భవనంలోని పలు అంతస్తుల కిటికీలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో ఆస్తినష్టం పరిమితంగానే ఉందని సౌదీ ఇంధన మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపింది. రియాద్‌పైకి వచ్చిన హౌతీల క్షిపణులను గగనతలంలోనే అడ్డుకున్నామని సైనిక కూటమి ప్రకటించింది. దాడికి తామే బాధ్యులమని హౌతీ తిరుగుబాటుదారులు ప్రకటించారు. ఇటీవలి కాలంలో సౌదీ అరేబియాపై క్షిపణులు, డ్రోన్ల దాడులను ఈ సంస్థ తీవ్రతరం చేసింది. విమానాశ్రయాలు, ఓడరేవులు, చమురు సంబంధిత కేంద్రాలు లక్ష్యంగా




దాడులు జరుగుతున్నాయి. సౌదీ అరేబియా, ఇరాన్ మద్దతున్న హౌతీల మధ్య జులైలో మరోసారి ఘర్షణలు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులకు ఇది మరో సమస్యగా మారింది. ఫిబ్రవరిలో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల అనంతరం విస్తృత యుద్ధ వాతావరణం ఏర్పడింది. ఈ నేపథ్యంలో సౌదీపై హౌతీల దాడులు ప్రాంతీయ ఉద్రిక్తతలను మరింత పెంచుతున్నాయి.

రాహుల్ గాంధీ కంటే ముందే మరో మగ బిడ్డ!

ఆత్మకథలో సోనియా గాంధీ షాకింగ్ విషయం

న్యూఢిల్లీ,నవంబర్,10 :కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ రాసిన ఆత్మకథ ‘బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్ ఇవాళ విడుదలైంది. తన జీవితంలో చోటు చేసుకున్న ఎవరికీ తెలియని అనేక విషయాలను ఆమె ఈ పుస్తకంలో వెల్లడించారు. రాజకీయంగా జరిగిన కీలక పరిణామాలతో పాటు గాంధీ కుటుంబంలో చోటు చేసుకున్న సంచలనాలను ఆమె ప్రస్తావించారు. అయితే సోనియా గాంధీ– రాజీవ్ గాంధీ దంపతులకు రాహుల్ గాంధీ, ప్రియాంక వాద్రా గాంధీ మాత్రమే సంతానం ఉందని చాలా మంది అనుకుంటుండగా ఈ పుస్తకంలో సోనియా గాంధీ షాకింగ్ విషయం బయటపెట్టారు. తమకు మరో కుమారుడు సైతం పుట్టినట్లు వెల్లడించారు.అత్యంత విషాదకరమన ఘటన: తన జీవితంలోని అత్యంత విషాదకరమైన సంఘటనను తొలిసారిగా ఆత్మకథలో సోనియా గాంధీ వెల్లడించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీతో వివాహం తర్వాత తమకు జన్మించిన తొలి కుమారుడు పుట్టిన కొద్ది గంటలకే మరణించాడని గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో తామిద్దరం ఎంతగానో కుంగిపోయామని, రాజీవ్



గాంధీ సైతం తనతో పాటు కన్నీళ్లు పెట్టుకున్నారని వెల్లడించారు. రాహుల్ గాంధీ జన్మించడానికి ఏడాదికి పైగా ముందు జరిగిన ఈ విషాదం తమ కుటుంబాన్ని తీవ్రంగా కలచివేసిందని వివరించారు.

‘ఇక నిర్వీర్యమే..’ ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్!



వాషింగ్టన్: ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. సైనికపరంగా ఇరాన్ కథ ముగిసిందని, ప్రస్తుతం మరోసారి దాడులు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్‌రహ్మాన్ బిన్ జాసిమ్ అల్ థానీతో సమావేశమైన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమాన్ని శాశ్వతంగా నిర్వీర్యం చేసే పరిష్కారం కోసం ప్రయత్నాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. వైట్‌హౌస్‌లో మీడియాతో మాట్లాడిన ట్రంప్.. సైనికపరంగా ఇరాన్ పూర్తిగా బల హీనపడిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను కొనసాగించడంపైనే అమెరికా దృష్టి సారించిందన్నారు. ఇరాన్‌ను చాలా వరకు నిర్వీర్యం చేశామని, అయితే అక్కడి అణు కార్యక్రమానికి శాశ్వతంగా ముగింపు పలికే మార్గాలను అన్వేషిస్తున్నామని చెప్పారు. అవసరమైతే ఇరాన్‌పై మళ్లీ దాడులు చేసే అవకాశం ఉందని కూడా వ్యాఖ్యానించారు. అమెరికాలో ఇటీవల జరిగిన మిడ్‌టర్మ్ ఎన్నికల్లో ట్రంప్ నేతృత్వంలోని రిపబ్లికన్ పార్టీ కాంగ్రెస్ ఉభయ సభల్లో మెజారిటీ కోల్పోయింది. డెమోక్రాట్లు విజయం సాధించారు. ఇరాన్‌తో ఎనిమిది నెలలుగా కొనసాగుతున్న యుద్ధం కారణంగా ఇంధన ధరలు భారీగా పెరిగాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోని పలు రంగాలపై ఈ ప్రభావం పడింది. అమెరికా ప్రజల్లోనూ అసంతృప్తి పెరిగింది. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ మరోసారి దాడులు చేస్తామన్న హెచ్చరికల విషయంలో వెనక్కి తగ్గుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఖతార్ ప్రధాని అల్ థానీతో జరిగిన సమావేశంలో ఇరాన్ పరిస్థితిపై విస్తృతంగా చర్చించినట్లు ట్రంప్ తెలిపారు. ఈ విషయాన్ని తన ట్రూత్ సోషల్ ఖాతాలో వెల్లడించారు. ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ తదితర దేశాలు ప్రస్తుత పరిస్థితిని కొనసాగించాలని కోరుకుంటున్నాయని పేర్కొన్నారు. చరిత్రలోనే అతిపెద్ద నౌకాదళ దిగ్బంధనం, ఆపరేషన్ ఐరన్ గేట్ కొనసాగింపునకు ఆయా దేశాలు మొగ్గుచూపుతున్నాయని చెప్పారు.

షామీర్‌పేట సమీపంలో

రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆత్మహత్య



హైదరాబాద్,నవంబర్,10 :మేడ్చల్ జిల్లా కొంపల్లికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి గౌరీ శంకర్ వరప్రసాద్ (52) షామీర్‌పేట పరిధిలో సోమవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నారు. ముంచింతలపల్లి సమీపంలోని లక్ష్మాపూర్ చెరువు కట్ట వద్ద ఆయన గుర్తుతెలియని పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. షామీర్‌పేట పోలీసుల వివరాల ప్రకారం.. గౌరీ శంకర్ వరప్రసాద్ గత కొంతకాలంగా రియల్ ఎస్టేట్ రంగంలో వ్యాపారం నిర్వహిస్తున్నారు. అయితే, ఆయన పెట్టిన పెట్టుబడులు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో తీవ్రమైన ఆర్థిక సమస్యల్లో చిక్కుకున్నారు. అప్పులు పెరిగిపోవడం, వ్యాపారంలో నష్టాలు రావడంతో గత కొద్ది రోజులుగా ఆయన తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఈ ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు ప్రత్యామ్నాయంగా పౌల్ట్రీ ఫామ్ ఏర్పాటు చేయాలని వరప్రసాద్ భావించారు. ఆ వ్యాపారానికి తగిన స్థలాన్ని వెతికే క్రమంలో ఆయన తన ద్విచక్ర వాహనంపై షామీర్‌పేట పరిసర ప్రాంతాలకు వెళ్లారు. లక్ష్మాపూర్ చెరువు కట్ట సమీపంలో ఆయన సంచరిస్తుండటాన్ని స్థానిక గ్రామస్తులు చివరిసారిగా గమనించారు. ఆ తర్వాత తీవ్ర నిరాశతో ఆయన వెంట తెచ్చుకున్న పురుగుల మందును తాగినట్లు తెలుస్తోంది. చెరువు కట్ట వద్ద అపస్మారక స్థితిలో పడి ఉన్న వరప్రసాద్‌ను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న షామీర్‌పేట పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే ఆయన ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని, ఘటనపై కేసు నమోదు చేసుకుని పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

భగిని హస్త భోజనం,

ఘనంగా బాయ్ దూజ్ పండగ



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 10 (డీకే చాటింపు): కార్తీక శుద్ధ విదియ దీపావళి అనంతరం రెండవ రోజు భారత దేశం అంతటా జరుపుకుంటారు. సోదరీ సోదర బంధాలకు ప్రేమాను రాగాలకు, ఆప్యాయత లకు అద్దం పట్టే ఈ సాంప్రదాయ భగిని భోజనం పండుగ. భగిని అంటే సోదరి హస్త అంటే చేతితో స్వయంగా భోజనం పెట్టడం అని అర్థం. రక్షాబంధనం తో పాటు ఈ భగినీ హస్తభోజనం కూడా అన్నదమ్ములు అక్కచెల్లెళ్లకు ఎంతో ఇష్టత చేకూర్చేది ఈ పండగ. అక్క చెల్లెళ్ల ఆశీర్వాదాలు తీసుకొని మీకు వెన్నంటే ఎల్ల వేళలా ఉంటామని అన్నదమ్ములు తెలియ జేసేది ఈ పండగ. ముఖ్యంగా తెలంగాణ మహారాష్ట్ర కర్ణాటక మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలలో ఘనంగా ఈ పండగ జరుపు తారు. పురాణాల యమ ధర్మరాజు తన సోదరి అయిన యమునా ఇంటికి కార్తీక శుద్ధ విదియ రోజు భోజనం చేసి ఏం వారం కావాలి అని అడిగాడు. ఈరోజు సోదరి ఇంట్లో భోజనం చేసే అన్నదమ్ముల అందరికీ ఆయురారోగ్యాలు మృతి భయం తొలిగే వరంఇవ్వమని యమునా కోరింది. కడుపునిండా భోజనం చేసిన యమ ధర్మరాజుసంతోషించి ఎవరైతే ఈ భగిని హస్త భోజనం చేస్తారో వారికి అప మృత్యు దోషం, సుఖ సంతోషాలతో సౌభాగ్యాలతో ఉం టారని దీవించారు. నిజామాబాద్ నగరంలో ఉన్నబొద్దు కూరి బాబు రావు ప్రవీణ్ పరివారం, తాటి అశోక్,సత్యం పరి వారం,కొమ్మవార్ తదితరులు పండుగను జరుపుకున్నారు. సోదరీమణులు రాజమణి, రేవతి, జాగృతి లు హారతులు ఇచ్చి అన్నదమ్ములను ఆశీర్వదించారు.

కూలీలకు విరివిగా

ఉపాధి కల్పించాలి:కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 10 (డీకే చాటింపు): వీబీజీ రాంజీ పథకం కింద విరివిగా పనులు గుర్తిస్తూ, కూలీలకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించేలా అధికారు లు చొరవ చూపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సమీ కృత జిల్లా కార్యాల యాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం అదనపు కలెక్టర్ భుజంగరావుతో కలిసి వీబీజీ రాంజీ పథకం అమలు తీరుపై ఎంపీడీఓలు, ఎంపీఓ లు,ఏ.ఈ లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రతి గ్రామంలో పను లను ఎంపిక చేస్తూ, కూలీలకు ఉపాధి కల్పించడం ద్వారా పని దినాల లక్ష్యాన్ని అధిగ మించాలని కలెక్టర్ సూచించారు.ఎల్ నినో ప్రభావంతో నెలకొని ఉన్న ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో వీబీజీ రాంజీ కింద పనులను విస్తృత స్థాయిలో గుర్తించడం ద్వారా కూలీలకు తగిన ఉపాధి కల్పించి ఆదు కున్నట్లు అవుతుందని అన్నారు.అంతేకాకుండా వర్షాభావం వల్ల భూగర్భ జలాలు గణనీ యంగా పడిపోతున్న దృష్ట్యా,జలసిరి కార్య క్రమం కింద నిర్దేశించిన పనులను చేపట్టేందుకు ఇది ఎంతో ఉపయుక్త మైన సమయమని కలెక్టర్ అభిప్రాయ పడ్డారు. ఫాంపాండ్స్, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు, సోక్ పిట్లు, బోర్ వెల్ రీచార్జ్ గుంతలు వంటి పనులకు ప్రాధాన్యత నిస్తూవిరివిగా చేపట్టే లాచూడాలన్నారు.మండల ప్రత్యేక అధికారి నేతృత్వంలో అన్ని మండలాలలో తక్ష ణమే సమావేశాలు ఏర్పాటు చేసుకుని, ఒక్కో గ్రామం వారీగా ప్రణాళిక రూపొందించు కోవాలని కలెక్టర్ మార్గ నిర్దేశం చేశారు. గుర్తించి న పనులను సకాలం లో చేపడుతూ వారం వారం ప్రగతిని సమీక్షిం చాలని సూచించారు. కూలీల సంఖ్యను గణనీయంగా పెంచి నట్లయితే తదనుగు ణంగా మెటీరియల్ కంపోనెంట్ కేటాయించ బడుతుందని అన్నారు. దీనివల్ల పల్లెలలో ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే పనులు అందుబాటు లోకి వస్తాయని, కరువు పరిస్థితులను అధిగమించేందుకు కూడా ఇవి ఉపకరిస్తా యని గుర్తు చేశారు.. కూలీలకు ఉపాధి పనులు కల్పించే విషయంలో అధికా రులు, క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహ రించే వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు లేని చోట మెట్ లను నియ మించుకుని పనులు పెద్ద ఎత్తున కొనసాగే లా కృషి చేయాల న్నారు. ఈ సమావేశం లో డీఆర్డీఓ సాయన్న, జెడ్పీ సీ.ఈ.ఓ సాయా గౌడ్, జిల్లా నీటి పారు దల శాఖ అధికారి ప్రకాష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పెండింగ్

దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



బెల్లంపల్లి (డీకే చాటింపు) ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులు, పనులను గుర్తించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి అధికారులతో వివిధ ప్రభుత్వ పథకాల అమలు, పెండింగ్ దరఖాస్తులు, అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి.ఓ. నంబర్ 76, 58, 59 క్రింద వచ్చిన దరఖాస్తులు, భూ భారతి కార్యక్రమం, భూముల రీ-సర్వే, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

జి.ఓ. నం. 76, 58, 59 లకు సంబంధించిన దరఖాస్తుల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత కలిగిన లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు.

రీ-సర్వేకు సంబంధించిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని, భూ రికార్డుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల క్రింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి,

అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు మంజూరు చేసేందుకు అవసరమైన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ శాఖల మధ్య సమన్వయం పెంపొందించుకొని, ప్రజలకు సంబంధించిన సమస్యలను జాప్యం లేకుండా పరిష్కరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిఎస్ఐ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైదరాబాద్ -- నలంద ఇంటర్నేషనల్ హాస్టల్ ప్రారంభోత్సవం

కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి జి. కిషన్ రెడ్డి - మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్



ఎల్బీనగర్, (డీకే చాటింపు) జిఎస్ఐ లో నిర్వహించిన జిఎస్ఐ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైదరాబాద్ నలంద ఇంటర్నేషనల్ హాస్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి జి. కిషన్ రెడ్డి మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ విచ్చేసి హాస్టల్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొన్నారు.అలాగే రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులువనపల్లి శ్రీనివాస్ రెడ్డి , ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి , , కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి , జిఎస్ఐ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఎర్ర వినోద్ రెడ్డి , బీజేపీ సీనియర్ నాయకులు సిద్ధాల ఐలయ్య , సంజీవరెడ్డి , పంగ శ్యామ్ కుమార్ , కే. పద్మారెడ్డి , నూకల పద్మారెడ్డి తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నలంద ఇంటర్నేషనల్ హాస్టల్ ప్రారంభోత్సవం ద్వారా విద్యార్థులు, శిక్షణార్థులకు అవసరమైన వసతి సౌకర్యాలు అందుబాటులోకి రావడం విశేషం. విద్యా, శిక్షణ రంగాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఇలాంటి కార్యక్రమాలు కీలకంగా నిలుస్తాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రివర్యులు, పార్లమెంట్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు ఇతర ప్రముఖులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కార్పొరేషన్, ఉప్పల్ బాగయత్ ట్రస్ట్ కొత్తగా ఏర్పాటు చేయాలి

- తెలంగాణ జాతిపితంగా ప్రొఫెసర్ జయశంకర్ ని ట్యాంక్ బండ్ పై విగ్రహాన్ని పెట్టాలి-

అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొలే జగన్నాథం



హైదరాబాద్, (డీకే చాటింపు) బిసి సాధారిక భవన్లో వేదాస్ అసోసియేషన్ అధ్యక్షులు కుమారస్వామి ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కార్పొరేషన్, ఉప్పల్ బాగయత్ ట్రస్ట్ కొత్తగా ఏర్పాటు చేయాలని అదేవిధంగా తెలంగాణ జాతిపితంగా ప్రొఫెసర్ జయశంకర్ ని ట్యాంక్ బండ్ పై విగ్రహాన్ని పెట్టాలని మన పంచదారులను గుర్తించాలని తీర్మానించడం జరిగినది ఈ సమావేశానికి 10 కుల సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొని వారి వారి అభిప్రాయాలు తెలియజేసినారు ఈ సమావేశానికి అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొలే జగన్నాథం, సీనియర్ నాయకులు పులిగిల్ల రంగ చారి విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం అధ్యక్షులు గ్రేటర్ అధ్యక్షులు పుల్లోజు అశోక్ చారి ప్రధాన కార్యదర్శి కమ్మరి లక్ష్మీనారాయణ పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ రాళ్ల బండి విష్ణు చారి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్ల హనుమండ్లు అలాగే విశ్వకర్మ సంఘం రాష్ట్ర కార్యదర్శి దుబ్బాక కిషన్ అలాగే ఐక్య సంఘం వరంగల్ అధ్యక్షులు మరియు వేదాస్ అసోసియేషన్ మెంబర్లు కూడా పాల్గొన్నారు జై విశ్వకర్మ

ప్రజల ప్రాణాల కంటే రైస్‌మిల్ కార్యకలాపాలే ముఖ్యమా.

హైవేపై రైస్‌మిల్ రాంగ్ రూట్ దందా.. ఇంకెన్ని ప్రాణాలు బలికావాలి




పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ బీజేపీ సిద్ధిపేట్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ. హుస్నాబాద్‌లోని శ్రీ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్‌మిల్ వద్ద పార్కింగ్ సౌకర్యం లేకపోవడం, ట్రాక్టర్ల రాకపోకలకు సరైన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, హైవేపై రాంగ్ రూట్‌లో వాహనాలు నడపించడం వల్ల వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో జరిగిన ప్రమాదాల్లో ఆరు కుటుంబాలు తీవ్రంగా నష్టపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. నిన్న జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తండ్రి, కుమార్తె ప్రాణాలు కోల్పోగా, తల్లి, కుమారుడు ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారు. ఇంతటి విషాదం జరిగిన మరుసటి రోజే మళ్లీ అదే ప్రాంతంలో ట్రాక్టర్లు రాంగ్ రూట్‌లో హైవేపైకి వస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. కనీసం హెచ్చరిక బోర్డులు లేవు.. సరైన పార్కింగ్ ఏర్పాట్లు లేవు.. ట్రాఫిక్ నిబంధనల అమలుపై పర్యవేక్షణ కనిపించడం లేదు.

ప్రజల ప్రాణాల కంటే రైస్‌మిల్ కార్యకలాపాలే ముఖ్యమా?

రైస్‌మిల్‌కు వచ్చే ట్రాక్టర్లకు ప్రత్యేక పార్కింగ్ స్థలం ఎందుకు ఏర్పాటు చేయడం లేదు? హైవేపై రాంగ్ రూట్‌లోకి వాహనాలు రాకుండా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? రైస్‌మిల్‌కు సమీపంలోనే 100 మీటర్ల పరిధిలో వెయ్‌బ్రిడ్జ్ ఉన్న అంశంపై నిబంధనల ప్రకారం అధికారులు పరిశీలించారా? నిబంధనలు ఉల్లంఘన జరిగితే ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఒకవైపు ప్రమాదాల్లో కుటుంబాలు రోడ్డున పడుతుంటే.. మరోవైపు అదే తప్పులు పునరావృతం కావడం ఏమిటి? సంబంధిత రైస్‌మిల్ యాజమాన్యం, జాతీయ రహదారుల అధికారులు, పోలీస్, రవాణా శాఖ, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించాలి. రైస్‌మిల్‌కు ప్రత్యేక పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలి. ట్రాక్టర్ల రాకపోకలకు ప్రత్యేక మార్గం కల్పించాలి. రాంగ్ రూట్‌ను పూర్తిగా అరికట్టాలి. అవసరమైన హెచ్చరిక బోర్డులు, భద్రతా ఏర్పాట్లు చేయాలి. గత ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. వెయ్‌బ్రిడ్జ్ ఏర్పాటు, దూరం, సంబంధిత నిబంధనలపై అధికారులు స్పష్టత ఇవ్వాలి. ఇకనైనా అధికారులు కళ్లు తెరవాలి. మరో కుటుంబం రోడ్డున పడకముందే చర్యలు తీసుకోవాలి. లేదంటే ఈ సమస్యపై జిల్లా కలెక్టర్‌కు ఆధారాలతో కూడిన వినతిపత్రం అందించి, ప్రజల ప్రాణాల రక్షణ కోసం పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం. వ్యాపారాలు చేసుకోవడానికి ఎవరికీ అభ్యంతరం లేదు.. కానీ ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి వ్యాపారాలు చేసే పరిస్థితిని మాత్రం సహించేది లేదు అని పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ హెచ్చరించారు.

ఇప్పుడప్పుడే చర్చల్లేవ్

అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ వెల్లడి...



ఇరాన్ విషయంలో ఏం చేయాలనే దానిపై అన్ని అవకాశాలనూ పరిశీలిస్తున్నామని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చెప్పారు. ఆర్థిక, సైనిక, దౌత్య, రహస్య చర్యలు సహా అనేక మార్గాలు తమ పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. అయితే ఇరాన్‌తో ఇప్పుడప్పుడే చర్చలు జరిపే ప్రసక్తే లేదని తెలిపారు. హార్మూజ్ జలసంధిలో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులు ఆపేంతవరకూ ఆ దేశంతో చర్చలు జరపబోమని అన్నారు. ఇరాన్‌పై అమెరికా సైనిక చర్యల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ వాన్స్ అధ్యక్షభవనంలో విలేకరులతో మాట్లాడారు. 'దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరి స్పష్టంగా ఉంది. వాణిజ్య నౌకలపై దాడులు ఆపేంతవరకూ ఇరాన్‌తో చర్చించబోమని ఆయన చాలా స్పష్టంగా చెప్పారు' అని గుర్తు చేశారు. వాణిజ్య నౌకలపై ఇరాన్ జరుపుతున్న దాడులు రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ప్రయత్నాలు ముందుకు సాగడానికి ప్రధాన అడ్డంకిగా మారాయని చెప్పారు. చర్చలు తిరిగి ప్రారంభం కావాలంటే నౌకలను లక్ష్యంగా చేసుకోవడాన్ని ఇరాన్ ఆపేయాలని సూచించారు. ఇరాన్‌పై తాము చేపట్టిన సైనిక చర్యల కారణంగానే హార్మూజ్‌లో నౌకాయానం పెరగడానికి అనువైన వాతావరణం ఏర్పడిందని తెలిపారు. నవంబరులో మధ్యంతర ఎన్నికలు జరిగే వరకూ ఘర్షణలు కొనసాగుతాయా అని విలేకరులు ప్రశ్నించగా 'నేను దానిని యుద్ధంగా అనుకోవడం లేదు' అని అన్నారు. ప్రస్తుతం ఎలాంటి కాల్పులు జరగడం లేదని, ఆరు వారాల తర్వాత ప్రధాన ఆపరేషన్స్ ముగిసిపోయాయని చెప్పుకొచ్చారు.అయితే కొన్ని ప్రాంతాలలో తిరిగి పోరు ప్రారంభమైందని, ఇరాన్‌తో ఉద్రిక్తతలు పరిష్కారం కాలేదని తెలిపారు. ప్రస్తుత పరిస్థితికి ముగింపు లభిస్తుందా అని అడిగిన ప్రశ్నకు వాన్స్ బదులిస్తూ నిర్దిష్టమైన గడువు ఏదీ చెప్పలేనని, నౌకలపై జరుగుతున్న దాడులకు సంబంధించి ఇరాన్ నిర్ణయంపై అది ఆధారపడి ఉంటుందని చెప్పారు.

అసలు ఈ ప్రశ్నను ఇరాన్‌నే అడగాలని సూచించారు. పరిస్థితి క్షీణిస్తే ఇరాన్‌పై వేర్వేరు రూపాలలో ఒత్తిడిని కొనసాగిస్తామని అన్నారు. వెనిజులా చమురు నిల్వలపై నియంత్రణను అమెరికాకు బదిలీ చేసేందుకు ఉద్దేశించి కుదుర్చుకున్న ఒప్పందంతో అంతర్జాతీయ చమురు ధరలు దిగివచ్చాయని చెప్పారు. ఇరాన్‌పై తాము చేసిన యుద్ధానికి తగినంత సహకారం అందించని మిత్రదేశాలపై ఆయన మండిపడుతూ ఇంధన సంక్షోభాన్ని ట్రంప్ ఒంటిచేత్తోనే నిరోధించారని కొనియాడారు. ఇరాన్‌లోని సిరిక్ నగరంలో వివాహ వేడుకపై అమెరికా జరిపిన దాడి గురించి ప్రశ్నించగా దానిపై విచారణ జరుగుతోందని చెప్పారు. ఒకవేళ సైన్యం తప్పు చేస్తే గుణపాఠం నేర్చుకుంటుందని వాన్స్ అన్నారు.

డ్రోన్ అకాడమీ...



హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం డ్రోన్ అకాడమీ ద్వారా డీజీసీఏ సర్టిఫైడ్ శిక్షణను అందిస్తోంది. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ గుర్తింపు ఉన్న సర్టిఫికెట్‌తో పాటు ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి. : సినిమాల్లో కనిపించే అద్భుతమైన డ్రోన్ షాట్లు, రాజకీయ ర్యాలీల్లో తీసే ఏరియల్ వీడియోలు చూసి చాలా మంది డ్రోన్ ఎగరేయాలని అనుకుంటుంటారు. అయితే డ్రోన్‌ను ప్రొఫెషనల్‌గా నడపడం ఒక ప్రత్యేక నైపుణ్యం. అలాంటి వారికి తెలంగాణ ప్రభుత్వం డ్రోన్ అకాడమీ ద్వారా డీజీసీఏ సర్టిఫైడ్ శిక్షణను అందిస్తోంది. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ గుర్తింపు ఉన్న సర్టిఫికెట్‌తో పాటు ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి. అయితే, ఆధాయం విషయానికి వస్తే.. డ్రోన్ పైలెట్ ఆదాయం మీరు ఎంచుకున్న రంగాన్ని బట్టి మారుతుంది. వేలల్లో నుంచి లక్షల్లో కూడా ఆదాయం లభిస్తుంది.డ్రోన్ అంటే కేవలం ఒకే రకం కాదు. వినియోగాన్ని బట్టి అనేక రకాల డ్రోన్లు ఉంటాయి. వాటి పనితీరు, వినియోగం, భద్రతా నియమాలు, ఆపరేషన్ విధానాలపై పూర్తి స్థాయి శిక్షణ ఇస్తారు. కోర్సు పూర్తయిన తర్వాత డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నుంచి సర్టిఫికెట్ అందుతుంది. దేశంలో విమాన పైలెట్లకు కూడా ఇదే సంస్థ గుర్తింపు ఇస్తుండటంతో ఈ సర్టిఫికెట్‌కు మంచి ప్రాధాన్యం ఉంది.తెలంగాణ ప్రభుత్వం దీనికోసం ఒక వెబ్‌సైట్ తీసుకొచ్చింది. ఈ వెబ్ సైట్ లోకి వెళితే మీకు అందులో ఆప్షన్స్ వస్తాయి.

అందులో ఎన్ రోల్ ఆప్షన్ ఉంటుంది. దాని మీద క్లిక్ చేస్తే మీకు ఈ సంస్థ అందిస్తున్న కోర్సుల డిటెయిల్స్ కనిపిస్తాయి.

అందుబాటులో ఉన్న కోర్సులు..డీజీసీఏ సర్టిఫైడ్ డ్రోన్ పైలెట్ ట్రైనింగ్ ఈ కోర్సులో చిన్న, మధ్య తరహా డ్రోన్లను సురక్షితంగా టేకాఫ్, ల్యాండింగ్, టర్నింగ్ చేయడం నుంచి పూర్తి స్థాయి ఆపరేషన్ వరకు నేర్పిస్తారు. డ్రోన్ పైలెట్‌గా కెరీర్ ప్రారంభించాలనుకునే వారికి ఇది ఉత్తమ కోర్సు.రెండు రోజుల డ్రోన్ వర్క్‌షాప్..

ఇప్పటికే డ్రోన్ ఎగరేయడం తెలిసిన వారికి అడ్వాన్స్‌డ్ టెక్నిక్స్, కొత్త మోడళ్లపై అవగాహన కల్పించే శిక్షణ.వ్యవసాయ డ్రోన్ల ద్వారా పురుగుమందులు, ఎరువులు పిచికారీ చేసే విధానం నేర్పిస్తారు. డ్రోన్ ట్యాంక్ నింపడం, సమానంగా స్ప్రేయింగ్ చేయడం, సురక్షిత వినియోగంపై శిక్షణ ఉంటుంది. వీడియో షూటింగ్‌లకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది.డ్రోన్ ద్వారా భూసర్వే, మ్యాపింగ్, డేటా విశ్లేషణ వంటి నైపుణ్యాలు నేర్పిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం, ప్రభుత్వ సర్వేల్లో వీటికి మంచి డిమాండ్ ఉంది.వ్యవసాయ డ్రోన్లను అసెంబుల్ చేయడం, లోపాలు గుర్తించడం, మరమ్మతులు చేయడం వంటి సాంకేతిక శిక్షణ అందిస్తారు.డ్రోన్ రంగంలో అత్యధిక అవకాశాలు ఉన్న విభాగాల్లో డ్రోన్ మ్యాపింగ్ ఒకటి. భూముల విస్తీర్ణం, వ్యవసాయ క్షేత్రాలు, నిర్మాణ స్థలాల సర్వే, మ్యాపింగ్ వంటి పనులు ఇందులో భాగం. సాంకేతిక పరిజ్ఞానం, విశ్లేషణా నైపుణ్యం ఉన్న వారికి ఈ విభాగంలో మంచి ఆదాయం, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
బుధవారం,నవంబర్,11, 2026

ప్రభుత్వ విద్య వికసించేనా?

విద్య సామాన్యుడికి ఒక ఆశయం, బతుకు బాగు చేసే ఒక సాధనం. మధ్య తరగతికి ఒక ఆకాంక్ష, అందీఅందని ద్రాక్ష. ధనవంతులకు మరింత ధనం సంపాదించడానికి ఉపయోగపడే ఆయుధం. ప్రభుత్వ రంగంలో ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా నిష్ణాతులైన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధిస్తుంటే విద్యార్థులు ఎంతో శ్రద్ధగా నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదిగేవారు. ప్రైవేటు రంగంలో అతికొద్ది పాఠశాలలు సేవాభావంతో పనిచేస్తూ విద్యార్థులను తీర్చిదిద్దేవి. కొద్దిమంది విద్యాభిమానులు లాభాపేక్ష లేకుండా ప్రైవేటు పాఠశాలలను నడపగా అతికొద్ది మొత్తంలో ఫీజు వసూలు చేస్తూ క్రైస్తవ మిషనరీ సంస్థలు పాఠశాలలను మంచి ప్రమాణాలతో నడిపాయి. ఇది 1990 వరకు పరిస్థితి. కాలక్రమేణా ప్రైవేటు పాఠశాలల సంఖ్య పెరిగింది. ఇంకా కార్పొరేట్ సంస్థలు పెద్ద సంఖ్యలో ఒకేసారి అనేక ప్రదేశాలలో పాఠశాలలు తెరిచి విద్యను వ్యాపారమయం చేశాయి. అదే క్రమంలో ప్రభుత్వం నెమ్మదిగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించకపోవడం కాంట్రాక్టు ప్రాతిపదికన నియమించడం చేస్తూ విద్యకు చాలా తక్కువ బడ్జెట్ కేటాయింపులు చేయడంతో అవి తమ ప్రభను కోల్పోయాయి. ప్రభుత్వం నెమ్మదిగా తన బాధ్యత నుండి దూరం పోయింది. ప్రభుత్వ పాఠశాలల భవనాలు కూడా శిథిలావస్థకు చేరుకోగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పెద్దపెద్ద భవనాల్లో నడుస్తుంటే తల్లిదండ్రుల ఆలోచనల్లో కూడా మార్పు వచ్చింది. విద్య క్రమంగా ప్రైవేట్ కార్పొరేట్ చేతుల్లోకి పోయింది. దానికి తోడు ప్రైవేట్ కార్పొరేట్ వ్యవస్థలు ఆంగ్ల మాధ్యమంలో నడుస్తుంటే ప్రభుత్వ బడులను తెలుగు మీడియంలోనే బోధన కొనసాగించడం అవి వెనుకబడి పోవడానికి మరో కారణమైంది. మౌలిక వసతుల కల్పన ముఖ్యంగా భవనాలు, మంచినీరు, టాయిలెట్స్ లేకపోవడం ఇవన్నీ కర్ణుడు చావుకు సవాలక్ష కారణాలు లాగా ప్రభుత్వ స్కూళ్లకు నెమ్మదిగా మరణ శాసనం రాశాయి. ఈ మధ్య వచ్చిన ఆకునూరి మురళి కమిటీ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 30 రకాల బడులు నడుస్తున్నాయి. ప్రభుత్వ రంగంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్, మున్సిపల్, గిరిజన వికాస కేంద్రాలు, ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, మోడల్ స్కూల్, పబ్లిక్ స్కూల్ రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనూ కస్తూర్బా పాఠశాలలు కేంద్రీయ నవోదయ పాఠశాలలు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోనూ నడవడం గమనార్హం. ఇక ప్రైవేట్ కార్పొరేట్ రంగాలలో టెక్నో, ఈ-టెక్నో, ఒలింపియాడ్, వరల్డ్, ఇంటర్నేషనల్, ఫౌండేషన్, డిజిటల్, పబ్లిక్ స్కూల్స్, ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, గ్రామర్ స్కూల్స్ వంటి రకరకాల ఆకర్షణీయమైన పేర్లతో పాఠశాలను నడిపిస్తూ తల్లిదండ్రులను, వారిపిల్లలను ఆకర్షిస్తున్నాయి. ఇన్ని రకాల పాఠశాలల్లోనూ కేవలం ఎస్‌సిఇఆర్‌టి, సిబిఎస్ఇ, ఐసిఎస్ఇ, ఐబి సిలబస్ మాత్రమే బోధిస్తారు. ప్రైవేట్ కార్పొరేట్ రంగాలలోని పాఠశాలలు శరవేగంతో దూసుకొని దోచుకుంటూ పోతుంటే ప్రభుత్వం ఇంకా మీనమేషాలు లెక్కిస్తూ ఆంగ్ల మాధ్యమం అమలు చేయడానికి సంకోచిస్తున్నది. కనీసం ఆరవ తరగతి నుండైనా ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టవచ్చు. అదే విధంగా కంప్యూటర్ స్కిల్స్ డిజిటల్ లిటరసీ వంటి నైపుణ్యాలు నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. లేదంటే వారు రానున్న కాలంలో ఇతరులతో పోటీ పడలేరు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని వెయ్యికి పైగా గురుకులాలలో ఆంగ్ల మాధ్యమంలోనే బోధన జరుగుతున్నది. కంప్యూటర్ విద్య కూడా నేర్పుతున్నారు. కానీ వాటిలో కేవలం ఐదు లక్షల మందికి మాత్రమే విద్య అందుబాటులో ఉన్నది. పైగా నేటి ప్రభుత్వం గురుకులాలను నిర్లక్ష్యం చేయడంతో వాటికి భవనాలు లేక ఆహార నాణ్యత కొరవడి, ఎలుక కాట్లు, పాము కాట్లతో విద్యార్థుల మరణాలతో వాటి పేరు ప్రతిష్టలు దిగజారాయి. ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాల పేరుతో ప్రతి నియోజకవర్గానికి ఒకటి మంజూరు చేసి రెండు వందల రూపాయలు కోట్లతో నిర్మాణాలు చేపట్టింది ఆ ప్రాజెక్టు పూర్తయి అది విద్యార్థులకు అందుబాటులోనికి వచ్చేనో రాదో ఎవరికీ తెలియదు. ఒకవేళ మళ్లీ ప్రభుత్వాలు మారితే వాటి భవిష్యత్తు ప్రశ్నార్థకమే. మరోపక్క ఆకునూరి వారి సిఫార్సుల ప్రకారం మండలానికి మూడు లేదా నాలుగు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పేరుతో ప్రస్తుతం ఒక వంద స్కూళ్లకు శ్రీకారం చుట్టింది. వాటి నిర్మాణం పూర్తయి అవి ఎప్పటికీ ఉపయోగంలోనికి వచ్చేను? ప్రతి స్కూల్ 1500 మందికి నర్సరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఆంగ్ల మాధ్యమంలో బోధనతో పాటుగా కంప్యూటర్ నైపుణ్యాలు, క్రీడలకు ప్రాధాన్యత ఇంకా రవాణా సౌకర్యం కూడా కల్పించే ఆలోచనతో ఉన్నది ఈ ప్రభుత్వం. దీని పర్యవసానంగా సమీపంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలను మూసివేయబోతున్నారు. మొత్తంగా 23 వేల పాఠశాలలకు మరణశాసనం రాస్తున్నది ఈ ప్రభుత్వం. కొన్ని వేల ఉపాధ్యాయ పోస్టులకు కూడా గ్రహణం పట్టనున్నది.



సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన

పోస్టర్లు ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్





నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 10 (డీకే చాటింపు): ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంచే లక్ష్యంతో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (I4Cజూదీ) నవంబర్ నెలను సైబర్ అవగాహన మాసంగా ప్రకటించింది. ప్రతి నెలా మొదటి బుధ వారం నిర్వహించే " సైబర్ జాగ్రూకత దివస్ " తో ఈ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. బ్యూరో ఆదేశాల మేరకు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం 11 గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆడిటోరి యంలో సైబర్ అవ గాహన సదస్సు జరిగింది. కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, హాజర య్యారు. ఈ సందర్భం గా పోలీస్ కమీషనర్ విద్యార్థులకు అవగా హన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానంగా మూడు అంశాలపై వివరించారు

1.ప్రకటనల మోసం -- వస్తువులు/సేవల డెలివరీ మోసం

సోషల్ మీడియా , వెబ్‌సైట్లు , మెసేజింగ్ యాప్‌లలో "70% డిస్కౌంట్", "మెగా సేల్" వంటి ఆకర్ష ణీయమైన ప్రకటనలు ఇచ్చి,UPIలేదా బ్యాంకు బదిలీద్వారాముందస్తు చెల్లింపులు తీసుకుం టారు. తర్వాత నకిలీ ఆర్డర్ వివరాలు చూపి, డెలివరీ ఆలస్యమైం దని కారణాలు చెప్పి, చివరకు ఫోన్ నంబర్ బ్లాక్ చేసి అదృశ్యమ వుతారు. దీనిని నివారించడానికి, తెలియని , ధృవీకరించని విక్రేతల నుంచి కొన వద్దు. అవాస్తవంగా త క్కువ ధరలను నమ్మవద్దు. ప్రముఖ ఈ-కామర్స్ వేదికలనే ఉపయోగిం చండి. చెల్లింపుకు ముందు విక్రేత వివరాలు, కస్టమర్ రివ్యూలు, రేటింగ్‌లు చూడండి. తెలియని విక్రేతలకు ముందస్తు చెల్లింపు చేయవదాని,

2.గుర్తింపు దొంగతనం -- క్రెడిట్/డెబిట్ కార్డు దుర్వినియోగం

"కార్డు పరిమితి పెంపు", "క్యాష్‌బ్యాక్", "రివార్డ్ పాయింట్లు" పేరుతో ఫిషింగ్ లింకులు,ూఖాఖ ఫైళ్లు పంపి, కార్డు నంబర్, జఒఎ, ూూ,ూ×చీ వంటి వివరాలను సేకరిస్తారు. వాటితో బాధితులకు తెలియ కుండానే ఆన్‌లైన్ కొనుగోళ్లు చేస్తారు. బ్యాంకు నుంచి లావాదేవీ అలర్ట్ వచ్చినప్పుడు లేదా ఖాతా నుంచి డబ్బు తగ్గినప్పుడు మాత్రమే బాధితులకు మోసం తెలుస్తుంది. దీనిని నివారించడానికి , తెలియని వనరుల నుంచిూఖాఖ ఫైళ్లు, యాప్‌లు ఇన్‌స్టాల్ చేయవద్దు. కార్డు వివరాలు, CVV, OTP, PIN ఎవరికీ చెప్పవద్దు. బ్యాంకు స్టేట్‌మెంట్లు, అలర్ట్ లను క్రమం తప్పకుం డా పరిశీలించండి. అనధికార లావాదేవీ జరిగితే వెంటనే కార్డు ను బ్లాక్ చేసి, బ్యాంకు కుసమాచారంఇవ్వండి.

3.వ్యాపార మరియు పెట్టుబడి మోసం -- స్టాక్స్/సోషల్మీడియా వాట్సాప్ గ్రూపుల్లో "గ్యారంటీ లాభాలు", "డబుల్ మనీ", "ఎఒూ ఇన్వెస్ట్‌మెంట్ గ్రూప్" పేరుతో ప్రకటనలు ఇస్తారు.స్టాక్ నిపుణు లుగా నటించి, నకిలీ ట్రేడింగ్ యాప్‌లు, ూఖాఖ ఫైళ్లు పంపు తారు. యాప్‌లో నకిలీ లాభాలుచూపి, మరిం త పెట్టుబడి పెట్టేలా ప్రోత్సహిస్తారు. పెద్ద మొత్తం జమ అయ్యాక విత్‌డ్రాలను నిలిపివేసి అదృశ్యమవుతారు. దీనిని నివారించ డానికి: సోషల్ మీడియా, మెసే జింగ్ యాప్‌లలో వచ్చే స్టాక్ చిట్కాలను నమ్మ వద్దు.ూఖాఖ ఫైళ్లు లేదా అనుమానాస్పద లింకుల ద్వారా ట్రేడింగ్ యాప్‌లు డౌన్‌లోడ్ చేయవద్దు. అసాధార ణంగా అధిక రాబడి, గ్యారంటీ లాభాల హామీలపై అప్రమత్తం గా ఉండండి. బ్రోకర్లు, పెట్టుబడి సలహా దారుల వివరాలను SEBI వంటి అధికారిక సంస్థల ద్వారా ధృవీక రించుకోండి.ఒత్తిడి, తొందరపాటు, భావోద్వే గాలకు లోనై పెట్టుబ డులు పెట్టవద్దు అన్నారు.పోస్టర్ల ఆధారంగా మోసాల గురించి వివరించారు: డిజిటల్ అరెస్ట్ మోసం: పోలీసులు లేదా ప్రభుత్వ అధికా రులుగా నటిస్తూ ఫోన్ చేసి, చట్టపరమైన చర్యల పేరుతో బెది రించి డబ్బు వసూలు చేస్తారు. పోలీసులు ఎప్పుడూ ఫోన్‌లో డబ్బు లేదా వ్యక్తిగత వివరాలు అడగరు. "డిజిటల్ అరెస్ట్" అనే ప్రక్రియే చట్టంలో లేదు. సోషల్ మీడియా నకిలీ ప్రొఫైల్ మోసం: నకిలీ ప్రొఫైల్స్ సృష్టించి స్నేహం పేరుతో దగ్గరై, మోసం చేయడం లేదా బ్లాక్‌మెయిల్ చేస్తారు. తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను అంగీకరించవద్దు.ముందు మీకు చెల్లిస్తారు, తర్వాత మిమ్మల్ని చెల్లించ మంటారు మోసం: మొదట చిన్న మొత్తం ఇచ్చి నమ్మకం కలి గించి, తర్వాత పెద్ద మొత్తం పెట్టుబడి పెట్టేలా చేస్తారు. సులభ సంపాదన ఆశతో మీ పొదుపును ప్రమాదంలో పెట్టవద్దు. గుర్తింపు రక్షణ: కస్టమర్ కేర్ పేరుతో వచ్చే ఫోన్ కాల్స్‌లో OTP, PIN, CVV అడిగితే చెప్పవద్దు. స్క్రీన్ షేరింగ్ మోసాలు: తెలియని వ్యక్తుల సూచనలతో స్క్రీన్ షేరింగ్ యాప్‌లు ఇన్‌స్టాల్ చేయవద్దు. "ఆగండి -- ఆలోచించండి -- అడుగు వేయండి" అని విద్యార్థులకు సూచించారు: ఆగండి (Stop): ఏదైనా లింక్ క్లిక్ చేసే ముందు లేదా డబ్బు పంపే ముందు ఒక్క క్షణం ఆగండి. ఆలోచించండి (ఫ్లఅఅఎ): ఆఫర్ నిజంగా సాధ్యమేనా, పంపుతున్నది ఎవరికి అని ఆలోచించండి. అడుగు వేయండి (Take Action): మోసం అనుమానం వస్తే వెంటనే ఫిర్యాదు చేయండి. విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను తల్లిదండ్రులకు , కుటుంబ సభ్యులకు , ముఖ్యంగా వృద్ధులకు తెలియజేయాలని, కుటుంబ సభ్యులం దరూ సైబర్ భద్రతా నియమాలు పాటించే లా చూడాలని కోరారు. ఎవరైనా సైబర్ మోసా నికి గురైన వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు కాల్ చేయండి. లేదా www.cybercrime.gov.in పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయండి. సమీప పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదిం చండి.కార్యక్రమం లో నిజామాబాదు ఏసీపీ ప్రకాష్ , సీసీపీఎస్ ఇన్స్పెక్టర్ మొఖీద్ పాషా , 3 టౌన్ ఎస్‌హెచ్ఓ హరిబాబు , సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవి కుమార్ , ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీ రాజన్న , సుమారు 400 మంది విద్యా ర్థులు,కళాశాల అధ్యా పకులు , సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది హాజరయ్యారు.

కస్తూర్బా బాలికల విద్యాలయంను తనిఖీ చేసిన కలెక్టర్





నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 10 డీకేచాటింపు): మెండోరా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యా లయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల ఆవరణ, టాయిలెట్లు, తరగతి గదులను పరిశీలించారు. స్టోర్ రూంలో నిలువ ఉ న్న పండ్లు, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను గమనిం చారు. ఎఫ్.ఆర్.ఎస్ యాప్ ద్వారా సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనం మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మెనూలో పేర్కొన్న క్యారెట్ కర్రీకి బదు లుగా ఆలూ కర్రీ వండ డాన్ని గమనించిన కలెక్టర్, నిర్వాహకు లను నిలదీశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతిలో డైట్ మెనూ రూపొందించిందని, దానిని పాటించకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తే ప్రయోజనం ఏమిటని మందలించారు.ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఆదేశిం చారు. పాఠశాల పరి సరాలు నిశితంగా పరిశీలించిన కలెక్టర్, నిరుపయోగ వస్తువు లు ఉండడాన్ని గమ నించారు. పరిశుభ్రత పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. తాను మరో మారు ఆకస్మిక తనిఖీకి వస్తానని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహ రించే వారిని ఉపేక్షిం చబోమని స్పష్టం చేశారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రహరీ గోడ పనులను నాణ్య తతో వేగంగా పూర్తి చేయించాలని ఆదేశిం చారు. అనంతరం 6వ తరగతి గదిని కలెక్టర్ సందర్శించి, విద్యార్థి నులకు పలు ప్రశ్నలు వేస్తూ వారి అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేశారు. తన వెంట తెచ్చిన చాక్లెట్లు, బహు మతులను అందించి చిన్నారులను ప్రోత్స హించారు. చక్కగా చదువుకోవాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని హితవు పలికారు.కలెక్టర్ వెంట స్థానిక ఎంపీడీఓ లక్ష్మణ్, ఎం.ఈ.ఓ శ్రీనివాస్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పద్మ తదితరులు ఉన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్...



బెల్లంపల్లి (డీకే చాటింపు) పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిది లో భాగంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి 12+వ వార్డు కు చెందిన అనారోగ్యం తో బాధపడుతున్న కొమిరె నర్సమ్మ భర్త:పోశంకి చికిత్స నిమిత్తం రూ.60,000 చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమం లో 12వవార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నెల్లిరమేష్, నాయకులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో ఘనంగా కిసాన్ మేళా

జనగామ నవంబర్ 10 డీకే చాటింపు జిల్లా ప్రతినిధి జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన కిసాన్ మేళాను జిల్లా కలెక్టర్ తో కలిసి,ఆత్మ చైర్మన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.మంగళవారం జనగామ పట్టణంలోని మినీ స్టేడియంలో ఆత్మ సౌజన్యంతో జిల్లా స్థాయి కిసాన్ మేళా కు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసారు.ఈ సందర్భంగా విజయ డెయిరీ,ఆగ్రో ఏజెన్సీస్, బయో సీడ్స్,వ్యవసాయ, మత్స్య,పరిశ్రమల శాఖలు,మహిళా శక్తి,రైతు సేవా కేంద్రం, ఎరువులు, పెస్టిసైడ్ ఉత్పత్తులు,వ్యవసాయ వరికరాలు, యంత్రాలను విక్రయించే ప్రైవేటు వ్యాపార సంస్థలు ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ తో పాటు పలువురు అధికారులు, జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన రైతులు సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. భారీగా ఏర్పాటు చేసినట్లు కనపడుతున్న కిసాన్ మేళా కు ఆయా గ్రామాల నుంచి రైతులను సమీకరిం చడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విపలమైనట్లు కిసాన్ మేళా కు వచ్చిన పలువురు రైతులు విచారం వ్యక్తం చేసారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి-నలుగురు పట్టివేత...

-కేసు నమోదు... -నారాయణపేట టౌన్ ఎస్సై ఏ.వెంకటేశ్వర్లు...



నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట పట్టణంలోని పేరపల్ల రోడ్డులో ఓ నిర్మానుష్య ప్రదేశంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు మంగళవారం నారాయణపేట టౌన్ ఎస్సై ఏ.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకోగా,మరో ఐదుగురు అక్కడి నుంచి పరారయ్యారు.పట్టుబడిన వారి వద్ద నుంచి పేకాటకు సంబంధించిన రూ.5,025 నగదు,4 సెల్‌ఫోన్లు,6 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై టౌన్ ఎస్ఐ వెంక టేశ్వర్లు మాట్లాడుతూ పేకాట ఆడుతూ పట్టుబడిన నలుగురిపై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.పరాయి వారి వివరాలను సేకరించి తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.జిల్లాలో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, పేకాట,జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎస్సై వెంకటేశ్వర్లు సూచించారు.

రాహుల్ తో పిసీసీ ఛీఫ్ సమావేశం



(డీకే చాటింపు,ఢిల్లీ) లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పిసిసి మహేష్ కుమార్ గౌడ్ మంగళవారం సమావేశమాయ్యారు. దాదాపు అరగంట పాటు జరిగిన సమావేశంలో పలు విషయాలపై చర్చించారు. రాహుల్ గాంధీ 13 లేదా 14న హైదరాబాద్ కు రాహుల్ వచ్చే అవకాశముందని మహేష్ కుమార్ తెలిపారు. భారత్ సమ్మిట్ తో పాటూ గిగ్ వర్కర్ల సమావేశంలో రాహుల్ పాల్గొనున్నారు. ఓబీసీల విషయంలో , ఓబీసీ ప్రాతినిధ్యంపై చర్చజరిగింది. తెలంగాణలో కాంగ్రెస్ పిసిసి అమలు చేస్తున్న కార్యక్రమాలపై రాహుల్ గాంధీకి పిసీసీ ఛీఫ్ నివేదిక ఇచ్చారు.13 లేదా 14న హైదరాబాద్ లో గిగ్ వర్కర్స్ తో సమావేశం పెట్టాలని రాహుల్ కోరారు.ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం గిగ్ యాక్ట్ చేసింది.సంస్థాగతంగా తెలంగాణలో కాంగ్రెస్ బూత్ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు చేపట్టిన కార్యక్రమాలు రాహుల్ కు ఆయన వివరించారు.నేతల మధ్యల గొడవలు పంచాయితీ లపై రాహుల్ తో చర్చ జరగలేదన్నారు. ఆ వ్యవహారం పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ చూసుకుంటారని మహేష్ కుమార్ చెప్పారు. హైదరాబాద్ లో సర్ కు వ్యతిరేకంగా సభ,మేగ బీసీ ర్యాలీకి రాహుల్ ను రావాలని కోరామని, ఇంకా తేదీలు ఖరారు కాలేదన్నారు. నవంబర్ లో నామినేటెడ్ పోస్టుల భర్తీ పూర్తి చేస్తాం.సోనియా గాంధీ ఆత్మకథను స్వాగతిస్తున్నాం. తెలంగాణలో సోనియా గాంధీ ఆత్మకథ పుస్తకంపై ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేస్తామని వివరించారు.

29వ రోజుకు చేరిన ఎన్హెచ్ ఉద్యోగుల సమ్మె


నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 10 (డీకే చాటింపు):వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో పనిచేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమ్మె ఈరోజుతో 29వ రోజుకు చేరింది. జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఈరోజు హైదరాబాదులోని కమీషనరేట్ కార్యాలయంలో కమిషనర్ ని కలవడానికి బయలుదేరి వెళ్లారు. సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని విన్నవించారు.



మీకు నేనున్నాను..!భరోసా ఇస్తూనే.. మూడోవ ఏటాలోకి అడుగు..!!

-నారాయణపేట నియోజకవర్గంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువైన భీష్మ రాజ్ ఫౌండేషన్... -విద్యాబుద్ధులు చెప్పిన గడ్డకు సేవ చేయాలనే సంకల్పంతో... -నవంబర్10,2024 న నారాయణపేటలో భీష్మ రాజ్ ఫౌండేషన్ స్థాపన... -రెండేళ్ల వ్యవధిలో రూ.కోట్ల విలువ చేసే సామాజిక సేవలు ఎన్నెన్నో...! -సమాజానికి మనం ఎంత ఇస్తే... -అది అంతకు రెట్టింపు తిరిగి ఇస్తుందనే ఆశయంతో... -ముందుకెళ్తున్న భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్...! -విద్య,వైద్య,నిరుపేదలకు చేయూత,ఇతరత్రా రంగాల్లో భీష్మ రాజ్ ఫౌండేషన్ కృషి... -అన్ని వర్గాల ప్రజల నుంచి ఆత్మీయ ప్రశంసలు.. ఆశీర్వాదాలు పొందుతున్న నేపథ్యం... -భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి జన్మదినం నేడే...!



నారాయణపేట,(డీకే చాటింపు): మీకు నేనున్నాను..అని భరోసా ఇస్తూ.. ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాల ద్వారా రెండేళ్లలో నారాయణపేట నియోజకవర్గ ప్రజలకు చేరువైన భీష్మ రాజ్ ఫౌండేషన్ రెండేళ్లు (మంగళవారంతో)పూర్తి చేసుకుని ముచ్చటగా మూడవ సంవత్సరంలోకి (బుధవారం)అడుగు పెడుతున్నారు.! సమస్యల మధ్య చిక్కుకున్న వారికి కేవలం ఆర్థిక సాయం చేయడమే కాక..మన చుట్టూ ఉండే వారి అవసరాలను అర్థం చేసుకోని..వారికి మద్దతు ఇవ్వడం..సరైన మార్గదర్శనం చేయడం ద్వారా వారి జీవితాల్లో సానుకూల మార్పును తీసుకొచ్చేందుకు తమ వంతు కృషి చేస్తున్నారు భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి..! సమాజానికి మనం ఎంత ఇస్తే..అది అంతకు రెట్టింపు తిరిగి తమకిస్తుందని..అది ధనం రూపంలో కాకపోయినా.. ఆత్మ సంతృప్తి రూపంలో.. ఆశీర్వాదాల రూపంలో తిరిగి వస్తుందనే ఆశయంతో ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు నడుం బిగించారు కే.రాజకుమార్ రెడ్డి.!భీష్మ రాజ్ ఫౌండేషన్ స్థాపించి రెండేళ్ల కాలంలో ఎవరు ఊహించని రీతిలో కోట్లాది రూపాయల వ్యయంతో కూడిన ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను నారాయణపేట నియోజకవర్గంలో చేపట్టి అన్ని వర్గాల ప్రజల నుంచి ఆధార అభిమానాలు.. ప్రశంసలు..ఆశీర్వాదాలు పోంది వారి మనసులను దోచుకున్నారు భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి.! కర్ణాటక సరిహద్దులో వెనుకబడిన నారాయణపేట నియోజకవర్గంలో విద్య, వైద్య,ఇతరత్రా రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు భీష్మ రాజ్ ఫౌండేషన్ కృషి చేస్తుందని ఆ ఫౌండేషన్ చైర్మన్ పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో రెండేళ్ల కాలంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన పలు సామాజిక సేవ కార్యక్రమాలే ఇందుకు నిదర్శనమని కే.రాజ్ కుమార్ రెడ్డి పేర్కొంటున్నారు.!

ముచ్చటగా మూడోవ ఏటాలోకి అడుగు...

భీష్మ రాజ్ ఫౌండేషన్ ముచ్చటగా మూడో సంవత్సరంలోకి బుధవారం అడుగుపెడుతుంది. కాలచక్రంలో రెండేళ్లు గడిచిపోయి..ముచ్చటగా మూడోవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో ఈ అనంతకాలంలోనే నియోజకవర్గ ప్రజలకు ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి చేరువయ్యారు. నారాయణపేటకు చెందిన కే.రాజ్ కుమార్ రెడ్డి1996-97నారాయణపేట సికిలిగేరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థి. హైదరాబాదులో స్థిరపడిన రాజ్ కుమార్ రెడ్డి రియల్ ఎస్టేట్ తదితర రంగాల్లో ప్రస్తుతం రాణిస్తున్నారు. నారాయణపేట నియోజకవర్గం మొదటి నుంచి వెనుకబడిన ప్రాంతం అనే పేరు ఉందని,తాను జన్మించిన ఈ గడ్డకు ఆ పేరును తొలగించి విద్య, వైద్య,ఇతరత్రా రంగాల్లో అభివృద్ధి పరచాలనే సంకల్పంతో నవంబర్ 10, 2024న నారాయణపేటలో భీష్మ రాజ్ ఫౌండేషన్ స్థాపించారు.నవంబర్11 నుంచి తమ జన్మదిన వేడుకల సందర్భంగా భీష్మ రాజ్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చిట్టి అన్ని వర్గాల వారిచే ప్రశంసలు పొందారు.గత రెండేళ్ల కాలంలో విద్య,వైద్య రంగాలతో నిరుపేద కుటుంబాలకు చేయూత, నారాయణపేటలో సీసీ కెమెరాల ఏర్పాటు,ఇంటర్, ఎస్ఎస్సిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయం,పలు దేవాలయాలకు తమకు తోచిన సహాయాన్ని అందజేసి ప్రశంసలు పొందారు రాజ్ కుమారెడ్డి. 2024 నవంబర్11నుంచి 2026 నవంబర్10 వరకు కోట్ల రూపాయల వ్యయంతో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి మీకు నేనున్నాను..అని భరోసా కల్పించారు భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి.! ప్రధానంగా విద్య,వైద్య రంగానికి పెద్దపీట వేసి... దానికి తోడు పలు దేవాలయాలకు,కళ్యాణ మండపం తదితర వాటికి చేయూత అందించారు.

జన్మించిన గడ్డకు తమ సంపాదనలో కొంత ఖర్చు...

వెనుకబడిన నారాయణపేటను అభివృద్ధిపరిచేందుకే భీష్మ రాజ్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని,సంపాదించిన సంపాదనలో కొంత తాము జన్మించిన గడ్డకు ఖర్చు చేయాలని నిర్ణయించినట్లు భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి తెలిపారు.నారాయణపేటను అభివృద్ధి చేయాలని నిర్ణయించాను.వెనుకబడిన ఈ ప్రాంతంలో ప్రజలు ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు.ఆ సమస్యలను పరిష్కరిస్తాను. అలాగే ప్రజల్లో చైతన్యం కోసం ముందుకెళ్తాను.ఇతర ప్రాంతాలు అభివృద్ధిలో దూసుకెళ్తుంటే మనం మాత్రం వెనుకబడి ఉన్నాం.రోడ్లు, డ్రైనేజీలు,వైద్యం,విద్య ఈ విధంగాచెప్పుతో పోతే ఏవ్యవస్థ సక్రమంగా లేదు. నారాయణపేట గూర్చి ఎంత మాట్లాడుకున్నా తక్కువనే. విద్యాబుద్ధులు చెప్పిన గడ్డకు నేను సేవ చేయాలనుకున్నాను.నా ప్రాంత ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నట్లు భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే. రాజ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.పలు సేవా కార్యక్రమాలతో స్వల్ప కాలంలోనే డాక్టర్ అవార్డును పొంది నియోజకవర్గ ప్రజలకు మరింత చేరువయ్యారు.

ప్రజల బాధలు కలిచి వేశాయి...

వివిధ సమస్యల మధ్య సతమవుతున్న నారాయణపేట నియోజకవర్గ ప్రజల బాధలు తమను తీవ్రంగా కలిచి వేశాయి.ఈ నేపథ్యంలోనే భీష్మ రాజ్ ఫౌండేషన్ 2024 నవంబర్ నెలలో స్థాపించాను.ఈ రెండేళ్ల కాలంలోఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాను.ఈ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకున్నాను.వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేశాను.!చేస్తున్నాను.! నియోజకవర్గ ప్రజల్లో చైతన్యం రావాలి.అప్పుడే నియోజకవర్గం మరింతగా అభివృద్ధిలో ముందుకెళ్తుంది. పుట్టిన గడ్డకు రుణం తీర్చుకుంటాను.అది భీష్మ రాజు ఫౌండేషన్ లక్ష్యం..! అందులో భాగంగానే ఈ రెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయలతో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాను




కాంగ్రెస్ మైండ్ గేమ్ లో గులాబీ దళం



నల్గొండ, : వంద కాదు, ఐదువందలు కాదు.. ఏకంగా వెయ్యి రోజుల కాంగ్రెస్ మార్క్ పాలనపై అసెంబ్లీ సాక్షిగా 'ఛార్జ్‌షీట్' దాఖలు చేసి, రేవంత్ ప్రభుత్వాన్ని కడిగిపారేద్దామని గులాబీ బాస్‌లు పక్కా స్కెచ్ వేశారు. నల్ల చొక్కాలు తొడిగి, చేతిలో ప్లకార్డులు పట్టుకుని అసెంబ్లీ గేటు ముందు కేటీఆర్, హరీశ్‌రావులు దిగిన సీన్ చూసి.. ఇక ఈ వర్షాకాల సమావేశాల్లో 'హైవోల్టేజ్ డ్రామా' ఖాయం, కాంగ్రెస్ వికెట్ పడిపోవడం తథ్యం అని ప్రతిపక్ష శ్రేణులు తెగ మురిసిపోయాయి. తీరా కట్ చేస్తే.. అసలు కథ వేరేలా మారింది!ప్రభుత్వ వైఫల్యాలు, ఆరు గ్యారెంటీల బాకీల గురించి గళమెత్తాల్సిన చోట.. 'తాతా మధు' నోటి దురద పుణ్యమా అని కథ మొత్తం రివర్స్ తిరిగింది. పోలీసులతో తోపులాటలో ఆవేశం ఆపుకోలేక ఎమ్మెల్సీ గారు విసిరిన ఒక్క మాటతో.. కాంగ్రెస్‌కి బిగ్ ఆఫర్ దొరికినట్లయింది. "దళిత స్పీకర్‌ను అవమానిస్తారా?" అంటూ హస్తం నేతలు సెంటిమెంట్ కార్డు తీసి జనం మీదికి వదిలారు. ఇక అంతే! సభలో స్పీకర్ గారు కన్నీళ్లు పెట్టుకోవడం, కాంగ్రెస్ నేతలు 'దళిత ఆత్మగౌరవం' అంటూ రచ్చ చేయడం.. దీంతో బీఆర్ఎస్ తెచ్చిన 'వెయ్యి రోజుల వైఫల్యాల' అజెండా గాల్లో కలిసిపోయింది. ప్రభుత్వాన్ని కార్నర్ చేయాల్సిన గులాబీ నేతలు, చివరికి తమ నేత నోటిజారుడుకు సఫాయిలు చెప్పుకోవాల్సిన దయనీయ స్థితికి పడిపోయారు.రెండో రోజు సీన్ ఇంకా రసవత్తరంగా మారింది. అర్ధరాత్రి అరెస్టులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, ఎమ్మెల్సీ సభ్యత్వం రద్దు డిమాండ్లు.. ఇలా సీన్ మొత్తం బీఆర్ఎస్ నేతలకు ఊపిరాడకుండా చేసింది. ఇక సీఎం రేవంత్‌పై కేటీఆర్ గారు పెంచిన "డోస్" ఏమైనా వర్కవుట్ అయిందా అంటే.. అదీ లేదు! ప్రత్యర్థిని దెబ్బకొట్టబోయి తామే మరింత ఆవేశపడి, కాంగ్రెస్ నేతల చేతికి మరో ఆయుధాన్ని అందించారు.మరోవైపు, షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యల వివాదం బీఆర్ఎస్‌కు పక్కా "గోల్డెన్ ఛాన్స్". దాన్ని పట్టుకుని జనాల్లో సానుభూతి పిండుకోవాల్సిన చోట.. కేటీఆర్ కంపెనీ ఆవేశంలో ఊగిపోయి ఆ అవకాశాన్ని నీళ్లపాలు చేసుకుంది.మొత్తానికి 'ఛార్జ్‌షీట్' పట్టుకుని కాంగ్రెస్‌ను కడిగేద్దామని వచ్చిన బీఆర్ఎస్.. చివరకు స్టేషన్ల చుట్టూ, కేసుల చుట్టూ తిరిగే పరిస్థితి తెచ్చుకుంది. ప్రత్యర్థిని ఆవేశంలో ముంచి తప్పు చేయించడంలో కాంగ్రెస్ మాస్టర్ ప్లాన్ వర్కవుట్ అయితే.. ఉన్న అవకాశాలను వదిలేసుకుని గులాబీ దళం భలే 'సెల్ఫ్‌గోల్' వేసుకుందంటూ రాజకీయ విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు!

బహుజన చైతన్యానికి ముప్పు.. ఐక్యతే ఆయుధం!



కుల అసమానతలు, అణచివేతలకు వ్యతిరేకంగా సాగిన ప్రతిఘటనల చరిత్రే భారత సామాజిక చరిత్ర. ప్రతి సామాజిక న్యాయ ఉద్యమం సమాజాన్ని ముందుకు నడిపించినప్పటికీ, దానికి ప్రతి స్పందనగా ఆధిపత్య రాజకీయాలు కొత్త రూపాల్లో పునరావృతమవుతూనే ఉన్నాయి.. నేడు కూడా ఒకవైపు రాజ్యాంగ విలువలు, సమాన హక్కులు, ప్రాతినిధ్యం కోసం బహుజన పోరాటాలు కొనసాగుతుండగా, మరోవైపు వాటిని నిర్వీర్యం చేసే శక్తులు వివిధ రూపాల్లో పనిచేస్తున్నాయి. రాజ్యాంగ విలువలతో సాగిన నీట్ పరీక్ష లీకేజీ ఉద్యమం దేశ రాజకీయాల్లో ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభించి ప్రభుత్వాన్ని కదిలించింది. ఈ ఉద్యమం ఒక దళితుడు అభిజీత్ దీప్కే నాయకత్వంలో, ఒక ఆదివాసీ సోనమ్ వాంగ్ చుక్ స్ఫూర్తితో ప్రజ్వరిల్లింది. దీనికి ప్రతిఘాతకంగా ఇటీవల "రిజర్వేషన్ హఠావో ఆందోళన్" పేరుతో డిజిటల్ ఉద్యమం మొదలైంది. కుల ఆధారిత రిజర్వేషన్లను రద్దు చేసి, మెరిట్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్థిక ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.. దేశ రాజకీయ చరిత్రను పరిశీలిస్తే.. ఇప్పటివరకు ఈ సంఘటనలు రెండుసార్లు మాత్రమే జరిగాయి. ఉదాహరణకు ఒకటి 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి రావడంతో అగ్రకులాలు తమ అదనపు హక్కులు కోల్పోతున్నామని భావించి, ఎన్.డి. తివారి నాయకత్వంలో రాజ్యాంగాన్ని కాల్చి నిరసనకు దిగారు.. వేల సంఖ్యలో పార్లమెంట్ ముందు ధర్నాకు దిగారు.. రెండోది 1990లో మండల్ కమిషన్ అమలుకు వ్యతిరేకంగా కమండల్ పేరుతో దేశవ్యాప్తంగా ఆందోళనకు దిగారు. బీసీ రిజర్వేషన్ అమలును వ్యతిరేకించారు. ఈ రెండు సందర్భాల్లోనూ బహుజ నులకు భారత రాజ్యాంగం హక్కులైన విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు దగ్గరవడమే ప్రధాన కారణం. దేశంలో ఇంకా కొనసాగుతున్న కుల వివక్ష, సామాజిక అసమానతలను విస్మరించి రిజర్వేషన్లను రద్దు చేయాలన్న డిమాండ్ న్యాయబద్ధమేనా? నేడు దేశం ముందున్న అత్యంత కీలకమైన ప్రశ్న. రిజర్వేషన్లు తొలగిస్తే కుల వివక్ష తొలగిపోతుందా? లేక వేల ఏళ్లుగా అణచివేతకు గురైన వర్గాలు మరోసారి అదే చీకట్లోకి నెట్టబడతాయా? అనేది ప్రశ్న. అయితే, శతాబ్దాలుగా కుల ఆధిపత్యాన్ని కొనసాగించినవారే ఇప్పుడు 'రిజర్వేషన్ హఠావో' అనడం అట్టడుగు వర్గాల అవ కాశాలను, చైతన్యాన్ని బలహీన పరచడానికి కుట్ర చేస్తూ ప్రజా ఉద్యమంగా మలిచే ప్రయత్నం చేస్తున్నారు.. ఈ క్రమంలో రిజర్వేషన్ హఠావో ఉద్యమం సమానత్వానికా? ఆధిపత్యానికా ? అనే ప్రశ్నలు మేధావుల్లో తలెత్తుతున్నాయి. బహుజన యువత నాయకత్వంలో సీజేపీ ఉద్యమ విజయాన్ని ఓర్చుకోలేక అగ్ర వర్ణాలు "రిజర్వేషన్ హటావో" నినాదాన్నీ ముందుకు తేవడం గమనార్హం. అగ్రకులాల తెరవైకి తీసుకొచ్చి కృత్రిమ ఉద్యమం ఇది. ఇది కేవలం రిజర్వేషన్లపై వివాదం కాదు, శతాబ్దాల ఆధిపత్యానికి సబ్బండ కులాల చైతన్యం విసిరిన సవాల్. ఈ నేపథ్యంలో అణగారిన వర్గాల ఐక్యత ఎంత బలపడితే, ప్రతి ఘటన అంత తీవ్రంగా ఉంటుందనే చారిత్రక సత్యాన్ని ఈ పరిణామాలు మరోసారి స్పష్టం చేస్తున్నాయి.

ప్రజల ప్రాణాల కంటే రైస్‌మిల్ కార్యకలాపాలే ముఖ్యమా..?

హైవేపై రైస్‌మిల్ రాంగ్ రూట్ దందా.. ఇంకెన్ని ప్రాణాలు బలికావాలి





DK SARADHYAM LOOP CHAATIMPU వాయిస్

డీకే చాటింపు 10 నవంబర్ 2026: పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ బీజేపీ సిద్ధిపేట్ జిల్లా కార్యదర్శి మాట్లాడు తూ. హుస్నాబాద్‌లోని శ్రీ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్‌మిల్ వద్ద పార్కింగ్ సౌకర్యం లేకపోవడం,



ట్రాక్టర్ల రాకపోక లకు సరైన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, హైవేపై రాంగ్ రూట్‌లో వాహనాలు నడపించడం వల్ల వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో జరిగిన ప్రమాదాల్లో ఆరు కుటుంబాలు తీవ్రంగా నష్టపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. నిన్న జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తండ్రి, కుమార్తె ప్రాణాలు కోల్పోగా, తల్లి, కుమారుడు ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారు. ఇంతటి విషాదం జరిగిన మరుసటి రోజే మళ్లీ అదే ప్రాంతంలో ట్రాక్టర్లు రాంగ్ రూట్‌లో హైవేపైకి వస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. కనీసం హెచ్చరిక బోర్డులు లేవు.. సరైన పార్కింగ్ ఏర్పాట్లు లేవు.. ట్రాఫిక్ నిబంధనల అమలుపై పర్యవేక్షణ కనిపించడం లేదు.

ప్రజల ప్రాణాల కంటే రైస్‌మిల్ కార్యకలాపాలే ముఖ్యమా?

రైస్‌మిల్‌కు వచ్చే ట్రాక్టర్లకు ప్రత్యేక పార్కింగ్ స్థలం ఎందుకు ఏర్పాటు చేయడం లేదు? హైవేపై రాంగ్ రూట్‌లోకి వాహనాలు రాకుండా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? రైస్‌మిల్‌కు సమీపంలోనే 100 మీటర్ల పరిధిలో వెయ్‌బ్రిడ్జ్ ఉన్న అంశంపై నిబంధనల ప్రకారం అధికారులు పరిశీలించారా? నిబంధనలు ఉల్లంఘన జరిగితే ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు?

ఒకవైపు ప్రమాదాల్లో కుటుంబాలు రోడ్డున పడుతుంటే.. మరోవైపు అదే తప్పులు పునరావృతం కావడం ఏమిటి?

సంబంధిత రైస్‌మిల్ యాజమాన్యం, జాతీయ రహదారుల అధికారులు, పోలీస్, రవాణా శాఖ, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించాలి.

రైస్‌మిల్‌కు ప్రత్యేక పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలి.

ట్రాక్టర్ల రాకపోకలకు ప్రత్యేక మార్గం కల్పించాలి.

రాంగ్ రూట్‌ను పూర్తిగా అరికట్టాలి.

అవసరమైన హెచ్చరిక బోర్డులు, భద్రతా ఏర్పాట్లు చేయాలి.

గత ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

వెయ్‌బ్రిడ్జ్ ఏర్పాటు, దూరం, సంబంధిత నిబంధనలపై అధికారులు స్పష్టత ఇవ్వాలి.

ఇకనైనా అధికారులు కళ్లు తెరవాలి. మరో కుటుంబం రోడ్డున పడకముందే చర్యలు తీసుకోవాలి.

లేదంటే ఈ సమస్యపై జిల్లా కలెక్టర్‌కు ఆధారాలతో కూడిన వినతిపత్రం అందించి, ప్రజల ప్రాణాల రక్షణ కోసం పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం. వ్యాపారాలు చేసుకోవడానికి ఎవరికీ అభ్యంతరం లేదు.. కానీ ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి వ్యాపారాలు చేసే పరిస్థితిని మాత్రం సహించేది లేదు అని పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ హెచ్చరించారు.

విదేశీ మారక నిల్వల్లో ఫోర్త్ పొజిషన్ - రష్యాను అధిగమించిన భారత్

బెంగళూరు : భారతదేశ ఆర్థిక వ్యవస్థ మరో కీలక మైలురాయిని అందుకుంది. ఆర్బీఐ చేపట్టిన ప్రత్యేక పథకం కారణంగా దేశంలోకి డాలర్ల ప్రవాహం రికార్డు స్థాయిలో పెరగడంతో, విదేశీ మారక నిల్వలు (ఫారెక్స్ రిజర్వ్) ఆల్-టైమ్ గరిష్ఠానికి చేరాయి. దీంతో ఫారెక్స్ నిల్వలు కలిగిన దేశాల జాబితాలో రష్యాను అధిగమించి భారత్ ప్రపంచంలోనే నాలుగో స్థానానికి ఎగబాకింది.'బ్లూమ్‌బర్గ్' డేటా ప్రకారం.. సెప్టెంబర్ 4తో ముగిసిన వారంలో భారత ఫారెక్స్ నిల్వలు ఏకంగా 44.9 బిలియన్ డాలర్లు పెరిగి, 785.7 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 75,07,796 కోట్లు) రికార్డు స్థాయికి చేరాయి. ఈ భారీ పెరుగుదలతో ఇప్పటివరకు నాలుగో స్థానంలో ఉన్న రష్యాను భారత్ వెనక్కి నెట్టింది.


గ్రంథాలయాల అభివృద్ధికి రావిచెట్టు సేవలు

నిజాం రాజ్యంలో తొలి తెలుగు గ్రంథాలయం స్థాపన ఎప్పుడు ఎక్కడ జరిగిందో చాలా మందికి తెలియదు. అప్పటి రాంకోఠిలోగల రావిచెట్టు రంగారావు బంగాళాలో స్థాపించడం జరిగింది. నాటి వ్యవస్థాపక సమావేశానికి పాల్వంచ, భద్రాచలం సంస్థానాధిపతి రాజా పార్థసారథి అప్పారావు అధ్యక్షత వహించారు. ఆ గ్రంథాలయం తొలి అధ్యక్షుడుగా రాజానాయని వెంకట రంగారావు బహదూర్, కార్యదర్శిగా రావిచెట్టు రంగారావు ఎన్నికయ్యారు. మరునాటి నుంచే రంగారావు తెలుగు గ్రంథాలయ ఆవశ్యకతను తెలుగు ప్రజానీకానికి వివరించి చెబుతూ, మంచి గ్రంథాల సేకరణకు ఉపక్రమించారు. 1897 సంవత్సరంలో రంగారావు కొందరు మరాఠీ మిత్రుల సహకారంతో చతుర్వేదములు, దశోపనిషత్తులు, అష్టాదశ పురాణములు, కావ్యాలు, నాటకాలు, ఇతర సంస్కృత గ్రంథాలతో కూడిన 'శ్రీ శంకర భగవద్ పూజ్య పాద గీర్వాణ మంజూష' అనే గ్రంథాలయాన్ని తమ ఇంటిలోనే నిర్వహించేవాడు. తొలుత కొంతకాలం తమ బంగళాలోనే నిర్వహించబడ్డ భాషానిలయానికి రావిచెట్టు సహధర్మచారిణి లక్ష్మీనరసమ్మ సేవలను అందించేది. ఆమెనే శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్రభాషా నిలయముకి అవసరమైన ఇల్లు కొనడానికి 3,000 రూపాయలు విరాళ మివ్వగా, ఆ డబ్బుతో ఇప్పుడు సుల్తాన్ బజార్ లో భాషా నిలయం భవనం ఉన్న చోటనే 1910లో ఒక పెంకుటిల్లు కొని, కొన్ని మార్పులు చేసి అందులో గ్రంథాలయం నెలకొల్పడం విశేషం.రావిచెట్టు రంగారావు (డిసెంబర్ 10, 1877 – జూలై 3, 1910) తెలంగా ణలో విద్యావ్యాప్తికి విశేష కృషి చేసిన ప్రముఖులు. రంగారావు 1877, డిసెంబర్ 10 న నరసింహారావు, వేంకమాంబ దంపతులకు నల్లగొండ జిల్లా, దండంపల్లి గ్రామంలో జన్మించారు.తల్లిదండ్రులు చిన్నతనంలోనే మరణించారు. ఆయన వివాహం 13వ యేట లక్ష్మీ నరసమ్మతో జరిగింది.

తల్లిదండ్రు ల ఆస్తిపాస్తులు మొత్తం రంగారావుకు సంక్రమించగా, తండ్రినుంచి సంక్రమించిన 'ముస్సబుగిరి' స్వీకరించి 'ముస్సబుదారు' అయ్యారు. తెలుగుతోపాటు హిందీ, మరాఠీ, ఇంగ్లీషు, సంస్కృతం భాషలు నేర్చుకున్నారు. తెలుగంటే వారికి వల్లమాలిన అభిమానం. మత, సాంఘిక, రాజకీయాల్లోనూ వారికి సరైన అవగాహన ఉండేది. రంగారావు, కొమర్రాజు లక్ష్మణరావుతో కలసి శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం, పిమ్మట విజ్ఞాన చంద్రికా గ్రంథమండలిని స్థాపించారు. సంస్కృత భాషపై ఆయనకు ఎనలేని గౌరవం. ఒక సంస్కృత గ్రంథాలయాన్ని స్థాపించి, దాని అభివృద్ధికి తోడ్పడి "శ్రీ శంకర భగవత్పూజ్యపాద గీర్వాణరత్న మంజూష" అన్న పేరుతో సంస్కృత గ్రంథాలయాన్ని ఆ గ్రంథాలయంలో కలిపారు. అందులో చతుర్వేదాలు, దశోపనిషత్తులు, అష్టాదశ పురాణాలు, కావ్యాలు, నాటకాలు ఇత్యాది సంస్కృత ప్రబంధాలెన్నో కొనుగోలు చేసి సేకరించి పాఠకుల సౌకర్యార్థం ఉంచారు. ఆ గ్రంథాలయం తాలూకు రెండువేల రూపాయల విలువపై వచ్చే వడ్డీతో ప్రతియేట కొత్తగా వచ్చే సంస్కృత గ్రంథాలు కొనుగోలు చేసేవారు. అలా గ్రంథాలయం మొదట రంగారావు ఇంట్లోనే స్థాపించ బడింది.

దాదాపు ఐదేండ్లపాటు కార్యదర్శిగా ఉన్నారు. ఎందరో దాతలవద్దకు వెళ్ళి చందాలు వసూలు చేసి, ఆరువందల రూపాయలు నిలువ చేశారు.హైదరాబాద్ లో శ్రీకృష్ణదేవరాయల పేరిట గ్రంథాలయం స్థాపించినట్టే, 1904 జనవరి 6న రాజా నాయిని వెంకటరంగారావు బహదూర్ సహకారంతో హనుమకొండ లో 'రాజరాజ నరేంద్ర' గ్రంథాలయాన్ని 1904 లో స్థాపించారు.

ఇంటర్నెట్ లేకుండా ఫోన్లలోనే డైరెక్ట్ లైవ్ టీవీ..



ఇంటర్నెట్ కనెక్షన్ లేకపోయినా, మొబైల్ డేటా ఖర్చు చేయకపోయినా ఫోన్‌లో లైవ్ టీవీ చూడగలిగే రోజులు త్వరలో చూడనున్నాం. ప్రభుత్వ ప్రసార సంస్థ ప్రసార భారతి డైరెక్ట్-టు-మొబైల్ (డీ2ఎం) సేవలను కమర్షియల్‌గా ప్రారంభించేందుకు వీలుగా వచ్చే నెలలో ప్రతిపాదన జారీ చేసే అవకాశం ఉంది. ఇప్పటివరకు ట్రయల్స్, టెక్నాలజీ పరీక్షలకే పరిమితమైన డీ2ఎంను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి ఇది కీలక అడుగు కానుంది. తేజస్ నెట్‌వర్క్ అభివృద్ధి చేసిన పరికరాలతో నిర్వహించిన టెక్నాలజీ వెరిఫికేషన్ పరీక్షలు ప్రభుత్వ సమీక్షలో అనుమతి సాధించిన తర్వాత ఈ ప్రాజెక్టుకు ఊపు వచ్చినట్లు సమాచారం. అయితే వాణిజ్య సేవలు ఎప్పటి నుంచి అందుబాటులోకి వస్తాయనే దానిపై ఇంకా స్పష్టత లేదు. ఇవి అందుబాటులోకి వస్తే త్వరలో మొబైల్ డేటా లేదా రీఛార్జ్ ప్లాన్‌తో పనిలేకుండానే స్మార్ట్‌ఫోన్లలో నేరుగా లైవ్ టీవీ, వార్తలు, క్రీడా ప్రసారాలను చూడవచ్చు. ప్రైవేట్ టెలికాం ఆపరేటర్లతో పనిలేకుండా, ఫోన్లలోని ఎఫ్ఎం రేడియో పనిచేసే విధానంలోనే రేడియో ఫ్రీక్వెన్సీల ద్వారా కంటెంట్‌ను ప్రసారం చేసే ఈ విధానం అందుబాటులోకి వస్తే, నెట్‌వర్క్ ట్రాఫిక్ తగ్గడంతో పాటు అత్యవసర హెచ్చరికలను కూడా ప్రజలకు క్షణాల్లో చేరవేయవచ్చు.

ఐఐటీ కాన్పూర్, తేజస్ నెట్‌వర్క్, సాంఖ్య ల్యాబ్స్ భాగస్వామ్యంతో దేశవ్యాప్తంగా 19కి పైగా నగరాల్లో నిర్వహించిన డీ2ఎం ట్రయల్స్ విజయవంతమయ్యాయి. 470-582 మెగాహెర్ట్జ్ స్పెక్ట్రమ్ బ్యాండ్‌లో ప్రసారాలు చేయడం వల్ల సెల్యులార్ నెట్‌వర్క్‌లకు ఎలాంటి అంతరాయం కలగదని, ఫోన్లు వేడెక్కే ప్రమాదం కూడా లేదని ప్రసార భారతి నివేదికలు స్పష్టం చేశాయి. ఢిల్లీ, బెంగళూరులలో నిర్వహించిన ప్రూఫ్-ఆఫ్-కాన్సెప్ట్ ప్రాజెక్టులు సాంకేతికంగా విజయం సాధించడంతో, ఈ సాంకేతికతను విస్తృత వ్యాపార స్థాయిలో అమలు చేయడానికి ప్రభుత్వం పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) మోడల్‌ను పరిశీలిస్తోంది. ఈ టెక్నాలజీ అమలులో రావడానికి ప్రధాన అడ్డంకి హార్డ్‌వేర్ సపోర్ట్ లేకపోవడమే. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న స్మార్ట్‌ఫోన్లలో డీ2ఎం ప్రసారాలను అందుకునే ఏటీఎస్‌సీ 3.0 ప్రామాణిక చిప్‌సెట్లు, యాంటెన్నాలు, బేస్‌బ్యాండ్ ప్రాసెసింగ్ యూనిట్లు లేవు. రాబోయే రోజుల్లో స్మార్ట్‌ఫోన్ తయారీదారులు ఈ ప్రత్యేక హార్డ్‌వేర్‌ను తమ హ్యాండ్‌సెట్లలో అమర్చాల్సి ఉంటుంది. అంతేకాకుండా, దేశమంతటా ఈ ప్రసారాలను నాణ్యంగా అందించాలంటే టెర్రస్ట్రియల్ ప్రసార టవర్ల నెట్‌వర్క్‌ను మరింత ఎక్కువగా విస్తరించాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు.

పుంజుకున్న స్టాక్ మార్కెట్ .. సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో




వరుస నష్టాల తర్వాత భారత స్టాక్ మార్కెట్ సోమవారం లాభాల్లోకి వచ్చింది. ట్రేడింగ్ ప్రారంభంలోనే సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు భారీగా పుంజుకున్నాయి.

ఉదయం సెన్సెక్స్ 643.98 పాయింట్లు లేదా 0.90 శాతం లాభపడి 72,451 వద్దకు చేరింది. నిఫ్టీ 50 సూచీ 164.85 పాయింట్లు లేదా 0.74 శాతం పెరిగి 22,582 వద్ద ట్రేడైంది.

నిఫ్టీ లాభాల్లో కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ రంగాల సూచీలు కీలకంగా నిలిచాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్ కూడా కొనుగోళ్ల మద్దతుతో లాభపడ్డాయి. అనూప్ బాగ్చీని కొత్త సీఈఓగా నియమించినట్లు ప్రకటించిన నేపథ్యంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు కూడా లాభాల్లో ట్రేడయ్యాయి.అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు దేశీయ మార్కెట్లకు మద్దతుగా నిలిచాయి. ముడి చమురు ధరలు తగ్గడం, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచే అవకాశాలు తగ్గడం పెట్టుబడిదారుల్లో ఆందోళనలను కొంతమేర తగ్గించాయి. అయితే, గత వారం మార్కెట్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ 1,986 పాయింట్లు, నిఫ్టీ 719 పాయింట్లు కోల్పోయాయి.

దీంతో వరుసగా ఎనిమిదో వారాన్ని కూడా నష్టాలతో ముగించాయి. గత 25 ఏళ్లలో ఇదే అత్యంత సుదీర్ఘమైన వారపు పతనంగా నమోదైంది. సోమవారం ప్రారంభమైన కొనుగోళ్లతో మార్కెట్లు తిరిగి పుంజుకునే సంకేతాలు కనిపించాయి.

పెట్రోల్ మంట.. డీజిల్ బాదుడు!



భారత్‌లో ఇంధన ధరల మంట మళ్లీ మొదలైంది. ప్రయివేటు ఇంధన రిటైలర్ నయారా ఎనర్జీ శనివారం నుంచి పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటరు పెట్రోల్‌పై రూ. 5, డీజిల్‌పై రూ. 3 చొప్పున పెంచేసింది. పశ్చిమాసియాలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఇంధన సరఫరాపై ఆందోళనలతో అంతర్జాతీయ చమురు మార్కెట్లలో ధరలు పెరగడం రిటైలర్లపై ఆర్థిక ఒత్తిడిని పెంచుతోందని ఆ వర్గాలు తెలిపాయి.

ధరల పెంపు నయారా ఎనర్జీకి ఇదే తొలిసారి కాదు. ఈ ఏడాది మార్చి 26న కూడా పెట్రోల్‌పై రూ. 5, డీజిల్‌పై రూ. 3 పెంచింది. ఆ సమయంలో పెట్రోల్ ధర రూ. 100.71, డీజిల్ ధర రూ. 91.31కు చేరాయి. అయితే పశ్చిమాసియా ఉద్రిక్తతలు తగ్గి చమురు ధరలు దిగిరావడంతో జులై 1న ఈ పెంపును వెనక్కి తీసుకుంది.

ఇప్పుడు మరోసారి ధరలు పెంచింది. దేశంలో ఈ సంస్థ 7,108 బంకులను కలిగి ఉంది. రిలయన్స్-బిపి 2,304 బంకులను నిర్వహిస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న 1,04,137 పెట్రోల్ బంకుల్లో 90 శాతానికి పైగా వాటా కలిగిన ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం కంపెనీలు ధరలపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటాయో వేచి చూడాలి.

120కి పైగా నగరాలకు విస్తరించిన 'అమెజాన్ నౌ' అల్ట్రా-ఫాస్ట్ డెలివరీ



ఈ-కామర్స్ రంగం దిగ్గజం అమెజాన్ ఫాస్ట్ డెలివరీలకు పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని తన అల్ట్రా-ఫాస్ట్ డెలివరీ 'అమెజాన్ నౌ' సేవలను వేగంగా విస్తరిస్తోంది. కేవలం రెండు వారాల వ్యవధిలోనే ఈ సేవల పరిధిని రెట్టింపు చేస్తూ దేశవ్యాప్తంగా 120కి పైగా నగరాలకు విస్తరించినట్లు ప్రకటించింది. సుమారు 800 మైక్రో-ఫుల్‌ఫిల్‌మెంట్, అర్బన్ ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్ల నెట్‌వర్క్ సహాయంతో నిత్యవసరాలు, కిరాణా, ఫ్యాషన్, పర్సనల్ కేర్ నుండి చిన్న గృహోపకరణాల వరకు వేల ఉత్పత్తులను నిమిషాల వ్యవధిలోనే కస్టమర్లకుకు చేరుస్తోంది. ప్రతి త్రైమాసికంలో ఆర్డర్లు రెట్టింపు అవుతుండటంతో, అమ్మకాలు ఇప్పటికే 1 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని అమెజాన్ తెలిపింది. రాబోయే రోజుల్లో 300కి పైగా నగరాలకు విస్తరించి దేశంలోనే అతిపెద్ద 'డెలివరీ-ఇన్-మినిట్స్' నెట్‌వర్క్‌గా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు స్పష్టం చేసింది. అక్టోబర్ 8 నుండి ప్రారంభమయ్యే 'అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్' సందర్భంగా ఈ అల్ట్రా-ఫాస్ట్ డెలివరీ సేవలో భారీ ఆఫర్లు, ఎస్‌బీఐ కార్డులపై 10 శాతం తక్షణ డిస్కౌంట్లతో పాటు ప్రైమ్ సభ్యులకు అదనపు ప్రయోజనాలు అందిస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది.

ఏఐ ప్రయాణించే మార్గం సరైనది కాదు...!



ఓపెన్ ఏఐ సెఫ్టీ సిస్టమ్ అధిపతి రాజీనామా

వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఏఐ సాంకేతికతను నియంత్రించకుండా వదిలేస్తే.. అది మానవాళి మనుగడకే ముప్పుగా పరిణమిస్తుందని పలువురు టెక్ అధినేతలు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏఐ అభివృద్ధికి కృషి చేసిన పలువురు కీలక నంస్థల నిపుణులు పదవుల నుంచి వైదొలుగుతున్నారు. ఈ జాబితాలో తాజాగా ఓపెన్ ఏఐ సెఫ్టీ సిస్టమ్ అధిపతి డేవిడ్ రాబిన్సన్ చేరారు. ప్రస్తుతం ఏఐ ప్రయాణిస్తోన్న మార్గం సరైనది కాదని ఆరోపిస్తూ తన పదవికి రాజీనామా చేశారు."ప్రస్తుతం ఏఐ ప్రయాణిస్తోన్న మార్గం ఆమోదయోగ్యం కాదని భావించిన ాజూవనింఎ లోని మాజీ సహోద్యోగులు, పరిశ్రమలోని ఇతర అధికారుల వరుసలో ఇప్పుడు నేను కూడా చేరుతున్నాను. ఏఐ భవిష్యత్తు.. దానిని నిర్మించే కంపెనీలపై ఆధారపడి ఉంది. ఆ విషయంలో కంపెనీలు తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ప్రమాదకరమైన టెక్నాలజీని ఎలా ఎదుర్కోవాలనే వివేకం వాటికి ఉండట్లేదు. ఇందు కోసం కొంత వినయం అవసరం. అయితే.. మితిమీరిన ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లే వ్యక్తులకు సహజంగా వివేకం ఉండదు. ఏఐ భద్రత పట్ల మరింత లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉంది. సమస్యలు వచ్చిన తర్వాత రక్షణ చర్యలను మెరుగుపరచడానికి ప్రయత్నాలు చేపట్టడం సరైన చర్య కాదు. ఇటీవల పలు ఏఐ ఏజెంట్లు అదుపు తప్పి ప్రవర్తించాయి.

'హగ్గింగ్ సేఫ్' డేటాను హ్యాక్ చేసిన సమయంలో ఓపెన్ ఏఐ పొరపాటున ఏఐ ఏజెంట్ల సమూహాన్ని బయటకు వదిలింది. దీంతో శిక్షణలో ఉన్న మోడల్ ఇంటర్నెట్ యాక్సెస్ పరిమితులను దాటింది. కాబట్టి మానవుల కంటే ఎక్కువ సామర్థ్యం గల వ్యవస్థలను నిర్మించడానికి ఇది సరైన సమయం కాదు. ఏఐలో విపరీతమైన పురోగతి వల్ల భవిష్యత్తులో తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది" అని డేవిడ్ రాబిన్సన్ పేర్కొన్నారు. 2023లో ఓపెన్ ఏఐ ాజూవని ంఎ)లో చేరిన డేవిడ్ మొదట పాలసీ ప్లానింగ్ హెడ్‌గా.. ఆ తర్వాత దాని సేఫ్టీ సిస్టమ్స్ బృందంలో కీలక అధికారిగా ఎదిగారు.

క్రిప్టో ఆస్తులతో ఆర్థిక ముప్పు.....



ఆర్థిక స్థిరత్వం భవిష్యత్తులోనూ రక్షణ కవచంగా ఉంటుందన్న హామీ లేదని పేర్కొన్నారు.భౌగోళిక రాజకీయ పరిణామాలు, సైబర్ దాడులు, సాంకేతిక వైఫల్యాలు కూడా ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపవచ్చని హెచ్చరించారు.

బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని ప్రోత్సహిస్తున్నప్పటికీ భారత్ వంటి వర్ధమాన మార్కెట్లకు క్రిప్టో ఆస్తులు ముప్పుగా మారే అవకాశం ఉందని ఆర్‌బి గవర్నర్ సంజయ్ మల్హోత్ర హెచ్చరించారు. న్యూఢిల్లీలో జరిగిన కౌటిల్య ఎకనామిక్ కాంక్లేవ్‌లో మల్హోత్రా మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, భౌగోళిక రాజకీయ పరిణామాలు, సైబర్ దాడులు లేదా సాంకేతిక వైఫల్యాలు కూడా సంక్షోభానికి దారితీసే అవకాశం ఉన్నందున ఆర్థిక స్థిరత్వ పరిధిని మరింత విస్తరించాలని స్పష్టం చేశారు.

ప్రస్తుతం కనిపిస్తున్న ఆర్థిక స్థిరత్వం భవిష్యత్తులోనూ రక్షణ కవచంగా ఉంటుందన్న హామీ లేదని పేర్కొన్నారు. బ్యాంకింగ్, ఆర్థిక రంగాల్లో ఒత్తిళ్లు తక్కువ సమయంలోనే పేరుకుపోయే అవకాశం ఉన్నప్పటికీ.. వాటి పరిష్కారానికి మాత్రం సంవత్సరాలు పట్టవచ్చని తెలిపారు. భవిష్యత్ ఆర్థిక సంక్షోభం బ్యాంకింగ్ వ్యవస్థ నుంచే ప్రారంభం కావాల్సిన అవసరం లేదని మల్హోత్రా తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన కౌటిల్య ఎకనామిక్ కాంక్లేవ్‌లో మల్హోత్రా మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, భౌగోళిక రాజకీయ పరిణామాలు, సైబర్ దాడులు లేదా సాంకేతిక వైఫల్యాలు కూడా సంక్షోభానికి దారితీసే అవకాశం ఉన్నందున ఆర్థిక స్థిరత్వ పరిధిని మరింత విస్తరించాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం కనిపిస్తున్న

ఏఐఐబీ సహకారంతో స్కూళ్లకు మహర్దశ



నల్గొండ: తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలకు సరికొత్త రూపు ఇవ్వడంతో పాటు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల (టీపీఎస్) ఏర్పాటును వేగవంతం చేస్తోంది. అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలకు దీటుగా టీపీఎస్‌లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా కొత్తగా 73 టీపీఎస్‌ల నిర్మాణానికి తాజాగా పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఈ పాఠశాలల నిర్మాణానికి మొత్తం రూ.699.89 కోట్లను ఖర్చు చేయనున్నారు. ఇందులో రాష్ట్ర బడ్జెట్ నుంచి రూ.209.96 కోట్లు కేటాయించగా.. మరో రూ.489.93 కోట్లను ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ రుణంగా సమకూర్చనుంది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి నిర్మాణ ప్రక్రియను వేగంగా చేపట్టాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు, తెలంగాణ విద్య, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎండీని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నెలలోనే నిర్మాణ పనులకు టెండర్లు పిలవనున్నట్లు టీజీఈడబ్ల్యూఐడీసీ ఎండీ గణపతిరెడ్డి తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గత ఫిబ్రవరిలో నిర్ణయించారు. ఇప్పటికే ఇబ్రహీంపట్నం, అచ్చంపేట నియోజకవర్గాల్లో రెండేసి చొప్పున, గజ్వేల్‌లో ఒక టీపీఎస్‌కు అనుమతులు లభించాయి. ఇబ్రహీంపట్నం పరిధిలోని ఆరుట్ల టీపీఎస్ ఇప్పటికే ప్రారంభమైంది. మిగిలిన పాఠశాలల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. తాజాగా ప్రతిపాదించిన 95 పాఠశాలల్లో 73కి ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో.. ఇప్పటివరకు మంజూరైన టీపీఎస్‌ల సంఖ్య 78కు చేరింది. మిగిలిన పాఠశాలలపై కూడా త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు భిన్నంగా టీపీఎస్‌లు సెమీ రెసిడెన్షియల్ విధానంలో పనిచేయనున్నాయి. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పాఠశాలలను కూడా అవసరమైన మౌలిక వసతులతో టీపీఎస్‌లుగా తీర్చిదిద్దనున్నారు. సాధారణంగా కనీసం రెండు నుంచి మూడు ఎకరాల స్థలం ఉన్న పాఠశాలలను ఎంపిక చేసి.. వాటి పరిధిలోని సమీపంలోని మరో రెండు, మూడు పాఠశాలలను విలీనం చేసే విధానాన్ని అనుసరించనున్నారు. అవకాశం ఉన్న ప్రాంతాల్లో సమీపంలోని జూనియర్ కళాశాలలను కూడా ఈ సముదాయాల్లోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది.

టీపీఎస్‌లలో విద్యార్థులకు తరగతి గదులతో పాటు క్రీడా మైదానాలు, బాస్కెట్‌బాల్, వాలీబాల్ కోర్టులు, గ్రంథాలయాలు, కంప్యూటర్-సైన్స్ ల్యాబ్‌లు, ప్రీప్రైమరీ విద్యార్థుల కోసం ప్రత్యేక ఆట స్థలాలు వంటి సౌకర్యాలు కల్పించనున్నారు. ప్రీప్రైమరీ నుంచి పదో తరగతి లేదా ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్యను ఒకే క్యాంపస్‌లో అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. పాఠశాలల విలీనం ద్వారా ఒక్కో టీపీఎస్‌లో విద్యార్థుల సంఖ్య కనీసం 1000 నుంచి 1500 వరకు ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఒకే ప్రాంగణంలో చదవడం ద్వారా మెరుగైన విద్యా వాతావరణం ఏర్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అదే సమయంలో ఉపాధ్యాయుల సంఖ్య పెరగడం, వనరులను సమర్థంగా వినియోగించడం వంటి ప్రయోజనాలు కూడా ఉంటాయని అధికారులు చెబుతున్నారు.సాధారణ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందుతున్న నేపథ్యంలో.. టీపీఎస్‌లలో సాయంత్రం కూడా అల్పాహారం అందించే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోంది. విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక నైపుణ్యాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచడమే టీపీఎస్‌ల ప్రధాన ఉద్దేశమని అధికారులు చెబుతున్నారు.

కమలంలో కనిపించని అగ్రెసివ్ అప్రోచ్



హైదరాబాద్, : తెలంగాణ రాజకీయ రంగంలో భారతీయ జనతా పార్టీ ఒక ప్రత్యేకమైన సవాలును, అదే సమయంలో అపారమైన అవకాశాన్ని ఎదుర్కొంటోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బలమైన ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు కావాల్సిన సానుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ, ఆ అవకాశాలను ప్రత్యక్ష రాజకీయ ప్రయోజనాలుగా మలచుకోవడంలో బీజేపీ పూర్తి స్థాయిలో సఫలీకృతం కాలేకపోతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీ స్థానాలను గెలుచుకుని, 35 శాతం మేర ఓటు షేర్‌ను సాధించి తన ప్రాభవాన్ని చాటుకున్నప్పటికీ, ఆ ఊపును క్షేత్రస్థాయి స్థానిక నంన్థల ఎన్నికలు మరియు నియోజకవర్గ స్థాయిలో నిలబెట్టుకోవడంలో పార్టీ కొంత తడబడుతోంది.ప్రస్తుతం తెలంగాణ బీజేపీలో వ్యక్తమవుతున్న అతిపెద్ద లోపం బలమైన నిలకడైన నాయకత్వం . ఉత్తర తెలంగాణలో పార్టీకి గట్టి పట్టు ఉన్నప్పటికీ, తెలంగాణ వ్యాప్తంగా ఓటర్లను ఆకర్షించగల, సర్వమోదయోగ్యమైన అగ్రనేత కొరత స్పష్టంగా కనిపిస్తోంది. తరచూ మారుతున్న వ్యూహాలు, నాయకత్వ మార్పులు, అంతర్గత విబేధాలు క్యాడర్‌లో గందరగోళాన్ని నింపుతున్నాయి. ప్రజల సమస్యలపై నిలకడగా పోరాటం చేస్తూ, ప్రతీ నియోజకవర్గంలో పార్టీని నడిపించే ఒక పవర్‌ఫుల్ ఫేస్ లేకపోవడం పార్టీ విస్తరణకు ప్రధాన ప్రతిబంధకంగా మారిందిపాక్షికంగా బిఆర్ఎస్ వైఖరి పట్ల సానుభూతి, మెత్తటి వైఖరి అవలంబిస్తుందనే ప్రచారం కూడా బీజేపీకి రాజకీయంగా నష్టం చేకూరుస్తోంది. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై కోపంతో ఉన్న ఓటర్లు లేదా కాంగ్రెస్ పాలనపై అసంతృప్తి చెందుతున్న ప్రజలు ప్రత్యామ్నాయంగా బీజేపీ వైపు చూడాలంటే.. బీజేపీ స్పష్టమైన ప్రతిపక్ష పాత్రను పోషించాల్సి ఉంటుంది. బిఆర్ఎస్ గ్రాఫ్ పడిపోతున్న ప్రతిసారీ ఆ పార్టీ స్థానాన్ని ఆక్రమించడంలో వెనకబడితే, ఆ ఓటు బ్యాంక్ మొత్తం తిరిగి కాంగ్రెస్ వైపునకో లేదా స్వతంత్రుల వైపునకో మరలే ప్రమాదం ఉంది.భవిష్యత్తులో బీజేపీ అధికార పీఠానికి చేరువ కావాలంటే, బిఆర్ఎస్ సాంప్రదాయక ఓటు బ్యాంకును కైవసం చేసుకోవడమే ఏకైక మార్గం. ఒకప్పుడు బిఆర్ఎస్‌కు అండగా నిలిచిన గ్రామీణ, వెనుకబడిన వర్గాలు, తటస్థ ఓటర్లను తనవైపు తిప్పుకునేందుకు పక్కా ప్రణాళిక అవసరం. బిఆర్ఎస్ నాయకత్వం రెస్ట్ మోడ్‌లో ఉందనే భావన ప్రజల్లో ఉన్నప్పుడు, ఆ ఖాళీని బీజేపీ తన నిరంతర ప్రజా ఉద్యమాల ద్వారా భర్తీ చేయాలి. కేవలం హిందూత్వ ఎజెండా లేదా పార్లమెంట్ ఎన్నికల నాటి ఇమేజ్‌పైనే ఆధారపడకుండా, స్థానిక సమస్యలపై పోరాటం చేయాల్సి ఉంటుంది. అయితే ఈ మార్గం అనుకున్నంత సులువు కాదు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ కాంగ్రెస్ తన సంక్షేమ పథకాలు, క్షేత్రస్థాయి యంత్రాంగంతో బలంగా నిలబడింది. బిఆర్ఎస్ ఓటు బ్యాంకును ఆకర్షించడంలో కాంగ్రెస్ సైతం తన మార్క్ చూపుతోంది. ఈ త్రికోణ పోటీలో బీజేపీ తన ప్రత్యర్థి కేవలం కాంగ్రెస్ మాత్రమేనని చాటిచెబుతూ, బిఆర్ఎస్ మిగిల్చిన రాజకీయ శూన్యాన్ని భర్తీ చేయడానికి సమగ్రమైన సంస్థాగత నిర్మాణం చేపడితే తప్ప అనుకున్న లక్ష్యం సాధ్యం కాదు.రాబోయే రెండేళ్ల సమయం తెలంగాణ బీజేపీకి అత్యంత కీలకమైనది. పార్లమెంటరీ నియోజకవర్గాల పరిధి దాటి, గల్లీ స్థాయి వరకు కమిటీలను బలోపేతం చేసుకోవడం, ఇతర పార్టీల నుంచి సీనియర్ నేతలను ఆకర్షించడం మరియు ఓటర్లలో నమ్మకాన్ని కలిగించేలా ఏకీకృత నాయకత్వాన్ని తీసుకురావడం తక్షణ అవసరం. వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ, సానుభూతి రాజకీయాలను పక్కనబెట్టి అగ్రెసివ్ అప్రోచ్‌తో ముందుకు వెళ్తేనే తెలంగాణలో కమలం వికసించే అవకాశాలు మెరుగవుతాయి

నన్ను పర్సనల్ గా కలిస్తే... మార్కులిస్తా..? జేఎన్టీయూ ప్రొఫెసర్ వాట్సప్ చాట్..!

న్యూఢిల్లీ, : దేశంలోనే ఎంతో ప్రసిద్ధి చెందిన జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)లో మరోసారి తీవ్ర స్థాయి లైంగిక వేధింపుల ఆరోపణలు వెలుగుచూశాయి. ఒక ప్రొఫెసర్ తమ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని, ఆయనతో గడిపితే పరీక్షల్లో ఎక్కువ మార్కులు వేస్తానని ఆశచూపాడని ఆరోపిస్తూ.. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 11 మంది విద్యార్థినులు విశ్వవిద్యాలయ అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసీసీ)ని ఆశ్రయించారు. ఈ తీవ్రమైన ఆరోపణల ఆధారంగా ఐసీసీ విచారణను వేగవంతం చేసింది. ముఖ్యంగా ఫిర్యాదు చేసిన విద్యార్థినులే స్వయంగా తమ ఎదుట హాజరై.. వాంగ్మూలాలు ఇవ్వాలని సూచించిందిమే మొదటి వారంలో జరిగిన వైవా పరీక్షల అనంతరం విద్యార్థులు మాత్రమే ఉన్న ఒక వాట్సాప్ గ్రూప్‌లో వచ్చిన మెసేజ్‌లు ఈ దారుణాన్ని వెలుగులోకి తెచ్చాయి. ముఖ్యంగా వైవా సమయంలో సదరు ప్రొఫెసర్ నుంచి తనకు ఎదురైన చేదు అనుభవాన్ని ఒక విద్యార్థిని ఆ గ్రూప్‌లో పంచుకుంది. ఈ సమాచారాన్ని చూసిన మరికొందరు విద్యార్థినులు ధైర్యం తెచ్చుకుని.. తమకు కూడా అదే ప్రొఫెసర్ నుంచి అలాంటి అనుభవాలే ఎదురయ్యాయని బయటకు చెప్పారు. వైవా సమయంలో ప్రొఫెసర్ లైంగిక ధ్వని ఉన్న వ్యాఖ్యలు చేయడమే కాకుండా, తనతో గడిపితే అదనపు మార్కులు వేస్తానని ఆశ చూపినట్లు విద్యార్థినులు ఆరోపించారు.కేవలం వైవా పరీక్షల సమయంలోనే కాకుండా.. జేఎన్‌యూ క్యాంపస్‌లో తన అధికారిక నివాసంలో నిర్వహించే సమావేశాలకు విద్యార్థినులను ఆహ్వానించి, అక్కడ కూడా లైంగికంగా వేధించేవాడని బాధితురాళ్లు ఆరోపిస్తున్నారు. తరగతి గదుల్లో పాఠాలు చెప్పే సమయంలోనూ అసభ్యకరమైన, అనుచితమైన కామెంట్లు చేసేవాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. మే నెలలో ఫిర్యాదు నమోదు కాగానే విశ్వవిద్యాలయానికి దాదాపు 45 రోజుల పాటు సెమిస్టర్ సెలవులు వచ్చాయి.

తిరిగి తరగతులు ప్రారంభమయ్యాక ఈ వ్యవహారం క్యాంపస్‌లో మళ్లీ తీవ్ర చర్చనీయాంశమైంది.ఈ క్రమంలోనే సీనియర్ విద్యార్థినులు సహా మరికొందరు ముందుకు వచ్చి ఆ ప్రొఫెసర్‌పై మరిన్ని ఫిర్యాదులు చేశారు. అయితే ప్రస్తుతం ఇది అంతర్గత విచారణలో ఉన్నందున ఏ వ్యాఖ్య చేయలేమని ఐసీసీ తెలిపగా.. జేఎన్‌యూ యాజమాన్యం కూడా ఇప్పటి వరకు దీనిపై అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. గతంలో కూడా జపాన్ రాయబార కార్యాలయ మహిళా అధికారితో అసభ్యకరంగా ప్రవర్తించిన స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్టడీస్ సీనియర్ ప్రొఫెసర్ స్వరణ్ సింగ్‌ను ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఉద్యోగం నుంచి తొలగించిన ఉదంతాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు.

అడ్డంగా బుక్కైన ఫోక్ సింగర్..!



హైదరాబాద్: గత వారం పది రోజుల నుండి ఎక్కడ చూసినా మనకు కనిపిస్తూ , వినిపిస్తున్న పేర్లు మాధురి రాథోడ్ , ఈశ్వర్ సాయి. గత కొంత కాలం నుండి రిలేషన్ లో ఉంటున్న వీళ్లిద్దరు , ఒకే రూమ్ లో ఉన్నప్పుడు , ఈశ్వర్ సాయి సతీమణి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం, ఆ తర్వాత ఆమె వీడియోలు రికార్డు చేసి సోషల్ మీడియా లో అప్లోడ్ చేయడం తో అవి సంచలనంగా మారడం వంటివి జరిగాయి. అనంతరం ఈశ్వర్ సాయి , మాధురి రాథోడ్ లకు సంబంధించిన ఎన్నో ఆడియో రికార్డ్స్ సోషల్ మీడియా లో లీక్ అయ్యాయి. ఇదంతా పక్కన పెడితే రీసెంట్ గానే మాధురి రాథోడ్ , తీవ్రమైన మనస్తాపానికి గురై,నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఈశ్వర్ సాయి పై ఫిర్యాదు చేసింది. తనని పెళ్లి చేసుకుంటానని మోసం చేసి , శారీరకంగా వాడుకొని , ఇప్పుడు వదిలేశాడని,అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆమె కోరింది. పోలీసులు కేసు నమోదు చేసి , దర్యాప్తు చేయగా , ఈశ్వర్ సాయి పరారీ లో ఉన్నట్టు తెలిసింది. అయితే పోలీసులు అతని పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని , తన పరువు మొత్తాన్ని బజారుకి ఈడ్చారని ఆవేదన వ్యక్తం చేస్తూ మాధురి రాథోడ్ ఆత్మహత్యాయత్నం చేసింది. ఆమె ఫ్యాన్ కి ఉరేసుకొని వేలాడుతుండడాన్ని గమనించిన కుటుంబ సభ్యులు , వెంటనే తలుపులు బద్దలు కొట్టి , లోపలకు చొరబడి మాధురి ప్రాణాలను కాపాడారు. ఒకవేళ వాళ్ళు కాస్త ఆలస్యం చేసి ఉన్నా ఈరోజు మాధురి రాథోడ్ మన మధ్య ఉండేది కాదు. అయితే ఆత్మహత్యాయత్నం చేసుకునే ముందు మాధురి రాథోడ్ రాసిన చివరి లేఖ , ఇప్పుడు సోషల్ మీడియా లో సంచలనం గా మారింది.ఆ లేఖలో ఏముందంటే 'ముందుగా నా కుటుంబానికి మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్తున్నాను. నాకు బ్రతకాలని లేదు.

నాకే ఎందుకు ఇలా జరుగుతుందో అర్థం కావడం లేదు, నేను ఎవరికీ ఎలాంటి హాని తలపెట్టలేదు. నాకు భవిష్యత్తు లేదు , అంతా అయిపోయింది. ఇలాంటి సమయం లో కూడా నా కుటుంబ సభ్యులు నాకు ఎంతో అండగా నిలిచారు. నా అభిమానులు కూడా చాలా సపోర్ట్ గా నిలిచారు. అందుకు ధన్యవాదాలు. మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాను , నేను చాలా పెద్ద తప్పు చేశాను, అందుకే దానికి శిక్ష గా చనిపోవాలని అనుకుంటున్నాను. ఇక నేను సమాజం లో ఎవరినీ ఫేస్ చెయ్యలేను, నా క్యారెక్టర్ పోయింది, ఇక బ్రతకాలని ఆశ చచ్చిపోయింది. నేను ఇక వెళ్ళిపోతున్నాను. నా చావుకు కారణం ఈశ్వర్ , శరణ్య , సంధ్య మరియు సోషల్ మీడియా ట్రోల్స్' అంటూ మాధురి రాథోడ్ ఆ లేఖలో చెప్పుకొచ్చింది.

పట్టాలపై నడిచే ఫైవ్ స్టార్ హోటల్



హైదరాబాద్: మనదేశంలో అత్యంత చవకైన రవాణా వ్యవస్థగా రైల్వే శాఖకు పేరు ఉంది. ఆంగ్లేయుల కాలం నుంచి మనదేశంలో రైల్వే వ్యవస్థ ఏర్పాటు అయింది. అప్పటినుంచి దినదిన ప్రవర్ధమానంగా ఎదుగుతుంది. ప్రతి ఏడాది ప్రయాణికులు పెరుగుతూ ఉండడం.. ప్రయాణికులు ప్రీమియం సౌకర్యాలు కోరుకుంటున్న నేపథ్యంలో.. రైల్వే శాఖ వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టింది. మొన్నటిదాకా వందే భారత్ రైళ్లలో స్లీపర్ కోచ్ లు అందుబాటులో ఉండేవి కాదు. ప్రయాణికుల నుంచి విజ్ఞప్తులు పెరిగిపోవడంతో రైల్వే శాఖ భారీగా వెచ్చించి.. సుదూర రాత్రి ప్రయాణాల కోసం వందే భారత్ స్లీపర్ కోచ్ లు అందుబాటులోకి తీసుకొచ్చింది. కొత్త వెర్షన్లో ప్రయాణికులకు అత్యద్భుతమైన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చేసాయి. ఒక రకంగా స్లీపర్ కోచ్ లను పట్టాల మీద నడిచే ఫైవ్ స్టార్ హోటల్ అని చెప్పవచ్చు.వందే భారత్ స్లీపర్ కోచ్ కు సంబంధించి ఒక వీడియో సోషల్ మీడియాలో బయటికి వచ్చింది. అందులో ఉన్న సౌకర్యాలు చూసి చాలామంది ఆశ్చర్యపోతున్నారు. ఇది ఒక లగ్జరీ హోటల్ లాగా ఉందని.. అద్భుతమైన సౌకర్యాలు ఇందులో ఉన్నాయని వ్యాఖ్యానిస్తున్నారు . ఆ వీడియోలో ఉన్న దృశ్యాలను చూస్తుంటే ప్రయాణికుల కోసం ప్రత్యేకమైన.. ప్రైవేట్ క్యాబిన్ ఉంది. అందులో లైటింగ్.. ప్రీమియం ఫినిషింగ్.. విశాలవంతమైన స్థలం అద్భుతంగా ఉన్నాయి.ప్రస్తుతం వందే భారత్ రైళ్లల్లో చైర్ కార్ ఏర్పాట్లు మాత్రమే ఉన్నాయి. కొత్తగా స్లీపర్ వెర్షన్ అందుబాటులోకి వచ్చింది. ప్రయాణికులకు ఈ కోచ్ అత్యంత సుఖవంతమైన నిద్ర వసతి అందిస్తుంది. అంతేకాదు ఫస్ట్ ఏసీ కోచ్ లలో విశాలవంతమైన స్థలాన్ని ఏర్పాటు చేశారు. క్యాబిన్ క్రమబద్ధంగా.. సౌకర్యవంతంగా ఉంది.

మెట్రోలకు కొత్త సిగ్నలింగ్... కొత్త కోచ్‌లు..!



హైదరాబాద్, : హైదరాబాద్ మెట్రో రైలు వ్యవస్థలో కొత్త కోచ్‌లను ప్రవేశపెట్టే ప్రక్రియలో కీలక సాంకేతిక అంశం తెరపైకి వచ్చింది. ప్రస్తుతం ఉన్న పాత రోలింగ్ స్టాక్‌తో కొత్త కోచ్‌లను అనుసంధానం చేయాలంటే.. కొత్త కోచ్‌లను పాత సిగ్నలింగ్ వ్యవస్థకు అనుగుణంగా తయారు చేయాలా? లేక ఇప్పటికే ఉన్న సిగ్నలింగ్, ట్రైన్ కంట్రోల్ వ్యవస్థనే ఆధునికీకరించాలా? అనే అంశంపై చర్చ జరుగుతోంది. రెండో మార్గమే మెరుగైనదని దిల్లీ మెట్రో రైలు కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ) సూచించినట్లు సమాచారం.ఇటీవల హైదరాబాద్‌కు వచ్చిన డీఎంఆర్‌సీ ఇంజినీర్లు కొత్త మెట్రో కోచ్‌ల కొనుగోలు అంశంపై హైదరాబాద్ మెట్రో రైలు అధికారులతో ప్రాథమికంగా చర్చించారు. పాత సాంకేతికతకు అనుగుణంగా కొత్త రైళ్లను ప్రత్యేకంగా రూపొందించడం కంటే.. మొత్తం సిగ్నలింగ్, ట్రైన్ కంట్రోల్ వ్యవస్థను ఆధునికీకరిస్తే భవిష్యత్తులో కొత్త కోచ్‌లను సమీకరించడం సులభమవుతుందని సూచించినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ మెట్రోలో ప్రస్తుతం 57 ట్రైన్ సెట్లు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో రైలులో మూడు కోచ్‌లు ఉంటాయి. ఉదయం, సాయంత్రం కార్యాలయాల రద్దీ వేళల్లో ప్రయాణికుల సంఖ్య భారీగా పెరుగుతుండటంతో ప్రస్తుతం ఉన్న రైళ్లు సరిపోవడం లేదని అధికారులు గుర్తించారు. రద్దీని తగ్గించడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన తీసుకుంది.ఇందులో భాగంగా 60 కొత్త కోచ్‌లు, అంటే 10 కొత్త మూడు కోచ్‌ల ట్రైన్ సెట్లను కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. వీటి సమీకరణకు సంబంధించిన ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. అయితే కొత్త కోచ్‌లను ప్రస్తుత వ్యవస్థతో అనుసంధానం చేసే విషయంలోనే సాంకేతిక సవాలు ఎదురవుతోంది. హైదరాబాద్ మెట్రో మొదటి దశలో కొనుగోలు చేసిన రోలింగ్ స్టాక్ ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్, ఆటోమేటిక్ ట్రైన్ ఆపరేషన్, కమ్యూనికేషన్ బేస్డ్ ట్రైన్ కంట్రోల్ వంటి సాంకేతిక వ్యవస్థలకు అనుగుణంగా రూపొందించారు.

కేసీఆర్ రాజీనామా చుట్టూ రాజకీయాలు!



మెదక్, : తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాజీనామా డిమాండ్ చుట్టూ భగ్గుమంటున్నాయి. అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరవుతున్న కేసీఆర్.. ఎమ్మెల్యే పదవిలో కొనసాగే నైతిక హక్కును కోల్పోయారని అధికార కాంగ్రెస్ ముప్పేట దాడి చేస్తుంటే, బీఆర్ఎస్ అంతే దీటుగా ప్రతిదాడికి దిగుతోంది. ఒకవైపు శాసనసభ సంప్రదాయాలు, నైతిక బాధ్యతల పేరిట కాంగ్రెస్ ఒత్తిడి పెంచుతుంటే, మరోవైపు దీనిని రాజకీయ ప్రతీకారంగా అభివర్ణిస్తూ బీఆర్ఎస్ సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగిస్తోంది. మొత్తంగా కేసీఆర్ హాజరు అంశం రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త రణరంగాన్ని సృష్టించింది.ప్రజాప్రతినిధిగా ఎన్నికైన వ్యక్తి సభకు రాకుండా తప్పించుకోవడం ప్రజాస్వామ్యానికే అవమానమని కాంగ్రెస్ నేతలు వాదిస్తున్నారు. ప్రజల సమస్యలను చట్టసభలో లేవనెత్తాల్సిన బాధ్యతను విస్మరిస్తూ, ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌కు ఎమ్మెల్యేగా కొనసాగే అర్హత లేదని అధికార పక్షం తేల్చి చెబుతోంది. అసెంబ్లీ గేటు తొక్కకుండా ప్రజాధనంతో వచ్చే జీతభత్యాలు, సదుపాయాలు అనుభవించడం సిగ్గుచేటని మంత్రులు నేరుగా విమర్శలు గుప్పిస్తున్నారు. పదేళ్లపాటు సీఎంగా పనిచేసిన వ్యక్తికి అసెంబ్లీలో కూర్చోవడానికి అహం అడ్డొస్తోందా అని కాంగ్రెస్ నిలదీస్తోంది. ప్రతిపక్ష నేత హోదా దక్కించుకుని కూడా సభలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో విఫలమయ్యారని, ప్రజా సమస్యలపై మాట్లాడే దమ్ము లేకపోతే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోంది.కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయి. కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడం వెనుక ఉన్న కారణాలను రాజకీయంగా, భావోద్వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాయి.

ట్రాన్స్ జెండర్ల ఆగడాలకు చెక్



హైదరాబాద్, : హైదరాబాద్ నగరంలో శుభకార్యాలు జరుగుతున్న ఇళ్లపై కొందరు ట్రాన్స్‌జెండర్ల పేరుతో చేస్తున్న దాడిపై తెలంగాణ పోలీసులు అప్రమత్తమయ్యారు. అక్రమ వసూళ్లు , బెదిరింపుల దందాపై తెలంగాణ పోలీస్ శాఖ తీవ్రంగా స్పందించింది. ఇటీవల చింతల్ ప్రాంతంలో జరిగిన ఒక గృహప్రవేశ కార్యక్రమంలో రూ.50,000 నగదు డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులను ఇంట్లోకి వెళ్లకుండా అడ్డుకున్న ఘటన కలకలం రేపింది. ఈ క్రమంలో బాధితులపట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, శాపనార్థాలు పెట్టడం పై తీసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంపై తెల ంగాణ డీజీపీ సీవీఆనంద్ తీవ్ర ఆగ్రహంవ్యక్తం చేశారు. ఇటువం టి బలవం తపు వసూళ్లపై రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ డ్రైవ్ నిర్వహించాలని ఆయన పోలీసు కమిషనర్లను ఆదేశించారు. చింత ల్‌లోని తమ నూతన గృహంలోకి అడుగుపెడుతున్న ఒక కుటుంబా న్ని కొందరు ట్రాన్స్‌జెండర్లు అడ్డుకున్నారు. అంత పెద్ద మొత్తంలో డబ్బులు ఇచ్చుకోలేమని ఆ కుటుంబం వేడుకున్నప్పటికీ, వారు వినిపించుకోకుండా తీవ్రపదజాలంతో దూషించారు. సామాజిక మాధ్యమాల్లో బాధితులు పంచుకున్న ఈ వీడియో వైరల్ కావడంతో పోలీసుల రక్షణ పై ప్రశ్నలు రేకెత్తించింది. పోలీసు చర్యలు కేవలం అక్రమ దందాలు, బెదిరింపులకు పాల్పడే నేరపూరిత మూకల పైనే ఉంటాయని, ఇవి మొత్తం ట్రాన్స్‌జెండర్ సమాజానికి వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికే ట్రాన్స్‌జెండర్ల జీవనోపాధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని గుర్తుచేశారు.

ఎర్రకోట పేలుళ్ల వెనుక అల్‌ఖైదా.. అధికారికంగా తేల్చిన ఐక్యరాజ్య సమితి



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో 2025 నవంబర్‌లో జరిగిన పేలుడికి అల్‌ఖైదా అనుబంధ సంస్థ 'అల్‌ఖైదా ఇన్ ద ఇండియన్ సబ్‌కాంటినెంట్' (ఏక్యూఐఎస్) కారణమని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ) అధికారికంగా పేర్కొంది. ఆగస్టు 10న విడుదలైన యూఎన్ఎస్సీ విశ్లేషణాత్మక సహాయ, ఆంక్షల పర్యవేక్షణ బృందం తన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. 2025 నవంబర్ 10న రాత్రి 7 గంటల సమయంలో ఎర్రకోట సమీపంలో కదులుతున్న హ్యుందాయ్ ఐ20 కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. కారును ఉమర్-ఎ-నబీ నడిపినట్లు దర్యాప్తులో గుర్తించారు. అతడే ఆత్మాహుతి దాడికి పాల్పడి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.ఈ దాడిని తొలుత పాకిస్థాన్ కేంద్రంగా ఉన్న జైష్-ఎ-మొహమ్మద్ (జేఈఎం) అని అయి ఉంటుందని అనుమానించారు. ఓ సభ్య దేశం కూడా వరుస దాడులతో పాటు రెడ్‌ఫోర్ట్ పేలుడికి జేఈఎం కారణమని పేర్కొన్నట్లు యూఎన్ఎస్సీ నివేదిక తెలిపింది. తాజాగా ఏక్యూఐఎస్‌కు అధికారికంగా ఆపాదించడం ఈ కేసులో కీలక పరిణామంగా మారింది. 2014లో ఏర్పాటైన ఏక్యూఐఎస్.. భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో అల్‌ఖైదా కార్యకలాపాలను విస్తరించేందుకు ఏర్పడిన ప్రాంతీయ అనుబంధ సంస్థ.

పెద్ద ముఠాల కంటే చిన్న చిన్న చెదురుమదురు సెల్‌లుగా పనిచేస్తూ లాజిస్టిక్స్, ఆర్థిక నెట్‌వర్క్‌లను అభివృద్ధి చేసుకుంటోందని యూఎన్ఎస్సీ నివేదిక పేర్కొంది. అల్‌ఖైదా, ఐఎస్ఐఎస్ అనుబంధ సంస్థల సామర్థ్యాలపై కూడా నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. రసాయన, జీవ ఆయుధాలపై ఆసక్తి ఉన్నప్పటికీ వాటిని తయారు చేయడంలో సాంకేతిక సవాళ్లు ఇప్పటికీ ఉన్నాయని తెలిపింది.

33 శాతం మహిళా రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి



న్యూఢిల్లీ : పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మహిళా సంఘాలు చేపట్టిన ధర్నా 18వ రోజుకు చేరింది. జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, ఢిల్లీ, పంజాబ్, హర్యానా వంటి పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన మహిళలు రౌస్ అవెన్యూ కోర్టు ముందు సమావేశమై, దీన్ దయాల్ ఉపాధ్యాయ మార్గ్ మీదుగా బాల్ భవన్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి ఐద్వా ప్రధాన కార్యదర్శి కనినిక ఘోష్ మాట్లాడుతూ తమిళనాడు అసెంబ్లీలో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), మహిళా రిజర్వేషన్‌పై తీర్మానాన్ని ప్రవేశపెట్టిన తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ చర్యను స్వాగతించారు. మహిళా రిజర్వేషన్ అనేది సామాజిక న్యాయానికి సంబంధించిన అంశమని, దీనిని తక్షణమే అమలు చేసేందుకు వీలుగా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియల నుంచి వేరు చేయాలని తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న వైఖరిని ఐద్వా, నేషనల్ కోయిలిషన్ ఫర్ ఉమెన్స్ రిజర్వేషన్ స్వాగతించాయి. ఈ కార్యక్రమంలో ఐద్వా ఉపాధ్యక్షులు పుణ్యవతి, జగమతి సాంగ్వాన్, కార్యదర్శులు ఆశా శర్మ, సవిత, పంజాబ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కవల్‌జీత్, ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆశా యాదవ్, ప్రధాన కార్యదర్శి కవితా శర్మ, ఉపాధ్యక్షురాలు మైమూనా, సెహబా ఫరూఖీ, అంజు ఝా తదితరులు ఉన్నారు.

టెక్సాస్‌లో కూలిన సైనిక హెలికాప్టర్



అమెరికాలోని టెక్సాస్‌లో సైనిక హెలికాప్టర్ కూలిన ఘటనలో ఇద్దరు సైనికులు మృతి చెందారు. సలాడో గ్రామం సమీపంలోని ఓ పొలంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మృతుల్లో హెలికాప్టర్ పైలట్, కో-పైలట్ ఉన్నారు. ఫోర్ట్ హుడ్ సమీపంలోని అమెరికా సైనిక స్థావరం నుంచి బయలుదేరిన ఎఫ్-64 అపాచీ దాడి హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో హెలికాప్టర్ కూలిపోయినట్లు అధికారులు తెలిపారు.

హెలికాప్టర్ అదుపు తప్పడం వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. కూలిన వెంటనే హెలికాప్టర్‌లో మంటలు చెలరేగి సమీపంలోని పొలానికి వ్యాపించాయి. దీంతో దాదాపు 100 ఎకరాల ప్రాంతం అగ్నికి ఆహుతైంది. సాయంత్రం 5 గంటల సమయానికి మంటలను సుమారు 45 శాతం అదుపులోకి తీసుకువచ్చినట్లు అధికారులు తెలిపారు. హెలికాప్టర్‌లో ఉన్న ఇద్దరు సైనికులు ఘటనాస్థలంలోనే మృతి చెందినట్లు అమెరికా సైన్యం వెల్లడించింది. వారి వివరాలను అధికారులు ఇంకా వెల్లడించలేదు. మృతదేహాలను కార్ల్ ఆర్. డార్నాల్ ఆర్మీ మెడికల్ సెంటర్‌కు తరలించారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను గుర్తించేందుకు అమెరికా సైన్యం దర్యాప్తు ప్రారంభించింది.

తొలిసారి భారత్ నుంచి గ్యాసోలిన్ దిగుమతి చేసుకుంటున్న రష్యా



ఉక్రెయిన్ దాడులతో పెట్రోల్ కొరతను ఎదుర్కొంటున్న రష్యాకు, చరిత్రలోనే తొలిసారిగా భారత్ నుంచి గ్యాసోలిన్ దిగుమతి చేసుకోవాల్సిన విచిత్ర పరిస్థితికి ఎదురైంది. రష్యా చమురు శుద్ధి కర్మాగారాలపై ఉక్రెయిన్ వరుసగా దాడులు చేస్తుండటంతో అక్కడ పెట్రోల్ కొరత తీవ్రంగా మారింది. క్లెప్లర్ డేటా ప్రకారం, రష్యా దక్షిణాసియా దేశం నుంచి మోటార్ ఇంధనాన్ని దిగుమతి చేసుకోవడం ఇదే తొలిసారి. తొలి సరుకు ఆగస్టు 5న రష్యాకు చేరింది. ఈ ఇంధనాన్ని రష్యాకు చెందిన అతిపెద్ద చమురు ఉత్పత్తిదారు రాస్‌నెఫ్ట్ మద్దతున్న నయారా ఎనర్జీ సరఫరా చేసింది. గుజరాత్‌లోని వడినార్‌లో ఉన్న నయారా రిఫైనరీ రోజుకు 4 లక్షల బ్యారెళ్ల చమురును శుద్ధి చేయగలదు. రష్యా రిఫైనరీలపై దాడులు పెరగడంతో జూలైలో అక్కడి చమురు శుద్ధి రోజుకు 36 లక్షల బ్యారెళ్లకు పడిపోయిందని ఈఏ అనలిటిక్స్ అంచనా వేసింది. ఇది సాధారణ స్థాయి కంటే దాదాపు మూడో వంతు తక్కువ. ఆ తర్వాత కూడా ఉక్రెయిన్ దాడులు కొనసాగాయి. దీంతో రష్యా దేశీయ డిమాండ్‌ను తీర్చేందుకు గ్యాసోలిన్, డీజిల్ ఎగుమతులపై ఆంక్షలు విధించింది. మరోవైపు మధ్యప్రాచ్యంలో అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు కూడా ప్రపంచ ఇంధన మార్కెట్‌పై ఒత్తిడిని పెంచుతున్నాయి. భారత్ నుంచి రష్యాకు వెళ్తున్న ఈ ఇంధనం నేరుగా కాకుండా ఈజిప్ట్‌లో షిప్-టు-షిప్ బదిలీల ద్వారా తరలిస్తున్నారు. జూన్ 18న రష్యా జెండాతో ఉన్న 'సైక్లోన్' నౌక వడినార్ నుంచి సుమారు 42,000 టన్నుల గ్యాసోలిన్ లోడ్ చేసుకుంది. జూలై 6న ఈజిప్ట్‌లోని దమియెటా పోర్టు సమీపంలో ఆ సరుకును 'గార్నెట్' అనే నౌకకు బదిలీ చేశారు. మరో రెండు నౌకలు కూడా వడినార్ నుంచి ఇంధనాన్ని తీసుకెళ్లి దమియెటా వద్ద ఇతర నౌకలకు బదిలీ చేసినట్లు షిప్-ట్రాకింగ్ డేటా పేర్కొంది.

వడ్డీ రేట్లను పెంచిన కెనరా, బిఒబి..




ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకులైన కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా (బిఒబి) తమ రుణ ఖాతాదారులపై వడ్డీ రేట్లను పెంచాయి. వివిధ కాలపరిమితుల రుణాలపై నిధుల వ్యయాధారిత వడ్డీ రేట్లను (ఎంసిఎల్ఆర్) 0.5-10 బేసిస్ పాయింట్ల (0.10 శాతం) వరకు పెంచుతూ ఈ రెండు బ్యాంకులు వేరు వేరుగా నిర్ణయం తీసుకున్నాయి. సవరించిన నూతన వడ్డీ రేట్లు బుధవారం నుంచే అమలులోకి వచ్చాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఇటీవల నిర్వహించిన ద్వైమాసిక ద్రవ్య విధాన సమీక్షలో ప్రాథమిక రేపో రేటును 5.25 శాతం వద్ద యథాతథంగా ఉంచిన వారం రోజుల్లోనే ఈ పెంపు చోటుచేసుకోవడం గమనార్హం. ఎంసిఎల్ఆర్‌తో అనుసంధానమైన గృహ, వాహన, వ్యక్తిగత రుణాలు తీసుకున్న పాత, కొత్త రుణగ్రహీతలపై ఈ నిర్ణయం ప్రభావం చూపనుండటంతో వారి నెలవారీ వాయిదాలు లేదా రుణ కాలపరిమితి పెరిగే అవకాశం ఉంది. సవరించిన రుణ రేట్ల ప్రకారం.. కెనరా బ్యాంక్ విభిన్న కాలపరిమితులపై వడ్డీ రేట్లను 5 బేసిస్ పాయింట్లు పెంచడంతో ఆ బ్యాంకు లెండింగ్ రేట్లు 7.95 శాతం నుంచి 9.10 శాతానికి చేరాయి. మరోవైపు బ్యాంక్ ఆఫ్ బరోడా ఎంపిక చేసిన కాలపరిమితిపై రేటును 10 బేసిస్ పాయింట్లు పెంచడంతో వడ్డీ రేట్ల శ్రేణి 7.85 శాతం నుంచి 8.75 శాతంగా మారింది.

ఎయిర్‌టెల్ టారిఫ్ షాక్...



ప్రైవేట్ రంగ టెలికాం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ తన ప్రీపెయిడ్ ప్లాన్‌లలో కీలక మార్పులు చేసింది. రూ.299, రూ.579, రూ.619, రూ.649 ధరలతో ఉన్న నాలుగు ప్లాన్‌లను తొలగిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా రూ.299 ప్యాక్ అందుబాటులో లేకపోవడంతో ఆ ప్లాన్ వాడుతున్న కస్టమర్లకు తదుపరి ఆప్షన్‌గా రూ.349 ప్యాక్ మాత్రమే మిగిలింది. అంటే నెలవారీ రీఛార్జ్ ఖర్చు దాదాపు 16 శాతం పెరగనుంది. అయితే రూ.199, రూ.219 ఎంట్రీ లెవల్ ప్లాన్‌లలో ఎలాంటి మార్పు చేయలేదు. ఎయిర్‌టెల్ ఈ నిర్ణయంపై అధికారికంగా వివరణ ఇవ్వకపోయినా, కంపెనీ లక్ష్యం సగటు వినియోగదారుడి నుంచి వచ్చే ఆదాయం(ఆర్పు)ను మరింత పెంచుకోవడమే అని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. గత వారం జరిగిన వాటాదారులతో ఎర్నింగ్స్ కాల్‌లో కూడా ఎయిర్‌టెల్ తక్కువ ధరకు అపరిమిత డేటా అందించే ప్లాన్‌లలో 'టారిఫ్ రిపేర్' అవసరమని సంకేతాలు ఇచ్చింది. 'టారిఫ్ రిపేర్' అంటే కేవలం ధరలు పెంచడం కాదు, మొబైల్ ప్లాన్‌ల స్ట్రక్చర్ మార్చడమని ఎయిర్‌టెల్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ గోపాల్ విట్టల్ అన్నారు. చాలా తక్కువ ధరకు అపరిమిత డేటా ఇవ్వడం వల్ల ఆర్పు పెరగడానికి పరిమితులు ఏర్పడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఎయిర్‌టెల్ ఇండియా ఆర్పు 5.6 శాతం పెరిగి రూ.264కు చేరింది. ప్రధాన టెలికాం కంపెనీల్లోనే ఇది అత్యధికం. టెలికాం కంపెనీలు ఆదాయాన్ని, ఆర్పును పెంచుకోవాలని చూస్తున్న సమయంలో ఎయిర్‌టెల్ తీసుకున్న ఈ నిర్ణయంతో ఇతర కంపెనీలకు కూడా ఇదే ధోరణిని అనుసరించే అవకాశం ఉంది.ముఖ్యంగా రూ.299 ప్యాక్ అందుబాటులో లేకపోవడంతో ఆ ప్లాన్ వాడుతున్న కస్టమర్లకు తదుపరి ఆప్షన్‌గా రూ.349 ప్యాక్ మాత్రమే మిగిలింది.

10 శాతం ఉద్యోగులకు ఒరాకిల్ షాక్..!



గ్లోబల్ టెక్నాలజీ దిగ్గజం ఒరాకిల్ మరోమారు తమ ఉద్యోగులపై వేటు వేయనుందని తెలుస్తోంది. ఎఐ, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాలపై దృష్టి సారిస్తున్న వేళ వ్యయ నియంత్రణే లక్ష్యంగా కంపెనీ మరో విడత తొలగింపులకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. గతేడాది మే31 నాటికి తన మొత్తం సిబ్బందిలో దాదాపు 13 శాతం మందిని అంటే సుమారు 21,000 మంది ఉద్యోగులను తొలగించింది.

ఆధార్ ఉంటే చాలు రూ.90 వేల వరకు హామీలేని రుణాలు



చిన్న వ్యాపారం ప్రారంభించాలనుకునే వీధి వ్యాపారులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం స్వనిధి యోజన ఆర్థికంగా ఉపయోగపడుతోంది. కరోనా సమయంలో ఉపాధి కోల్పోయిన వీధి వ్యాపారులకు అండగా 2020 జూన్‌లో ప్రారంభించిన ఈ పథకం ద్వారా ఎలాంటి హామీ లేకుండా దశలవారీగా రుణ సదుపాయం కల్పిస్తున్నారు. ఈ పథకం 2030 మార్చి 31 వరకు అమల్లో ఉండనుంది. పీఎం స్వనిధి యోజన కింద లబ్ధిదారులకు మొత్తం రూ.90,000 వరకు రుణం పొందే అవకాశం ఉంది. రుణాన్ని మూడు దశల్లో అందిస్తారు. మొదటి దశలో రూ.15,000, రెండో దశలో రూ.25,000, చివరి దశలో రూ.50,000 వరకు రుణం అందుతుంది. గతంలో గరిష్ఠ రుణ పరిమితి రూ.80,000 ఉండగా, దానిని రూ.90,000కు పెంచినట్లు సమాచారం. రుణాల మంజూరు, తదుపరి దశల అర్హతలు తిరిగి చెల్లింపు చరిత్రపై ఆధారపడి ఉంటాయి. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 75.5 లక్షలకు పైగా లబ్ధిదారులు ప్రయోజనం పొందినట్లు ప్రభుత్వం పేర్కొంది. రూ.17,800 కోట్లకు పైగా విలువైన 1.12 కోట్లకు పైగా రుణాలు అందించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించేందుకు క్యాష్‌బ్యాక్, వడ్డీ రాయితీ వంటి ప్రయోజనాలు కూడా అందుబాటులో ఉన్నాయి. పీఎం స్వనిధి పథకం కింద అర్హత సాధించిన లబ్ధిదారులకు యూపీఐతో అనుసంధానమైన రూపే క్రెడిట్ కార్డు సదుపాయం కూడా కల్పిస్తున్నారు. రెండో దశ రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లించే లబ్ధిదారులకు రూ.30,000 వరకు పరిమితితో క్రెడిట్ కార్డు అందించే అవకాశం ఉంది. డిజిటల్ చెల్లింపులపై క్యాష్‌బ్యాక్ ప్రయోజనం కూడా పొందవచ్చు. రుణం కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో ఆధార్ వంటి గుర్తింపు పత్రాలు అవసరం.

ఈ పథకం 2030 మార్చి 31 వరకు అమల్లో ఉండనుంది. పీఎం స్వనిధి యోజన కింద లబ్ధిదారులకు మొత్తం రూ.90,000 వరకు రుణం పొందే అవకాశం ఉంది. రుణాన్ని మూడు దశల్లో అందిస్తారు. మొదటి దశలో రూ.15,000, రెండో దశలో రూ.25,000, చివరి దశలో రూ.50,000 వరకు రుణం అందుతుంది. గతంలో గరిష్ఠ రుణ పరిమితి రూ.80,000 ఉండగా, దానిని రూ.90,000కు పెంచినట్లు సమాచారం. రుణాల మంజూరు, తదుపరి దశల అర్హతలు తిరిగి చెల్లింపు చరిత్రపై ఆధారపడి ఉంటాయి. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 75.5 లక్షలకు పైగా లబ్ధిదారులు ప్రయోజనం పొందినట్లు ప్రభుత్వం పేర్కొంది. అయితే, అర్హతలు, అవసరమైన పత్రాలు, రుణ పరిమితి బ్యాంకు మరియు పథకం ప్రస్తుత నిబంధనల ప్రకారం మారవచ్చు.

కాబట్టి దరఖాస్తు చేసుకునే ముందు అధికారిక పీఎం స్వనిధి పోర్టల్ లేదా సంబంధిత బ్యాంకు ద్వారా తాజా వివరాలను నిర్ధారించుకోవడం మంచిది. అర్హులైన వీధి వ్యాపారులు ప్రభుత్వ, భాగస్వామ్య బ్యాంకులు మరియు సంబంధిత రుణ సంస్థల ద్వారా పీఎం స్వనిధి రుణానికి దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు పరిశీలన, అర్హత నిర్ధారణ అనంతరం రుణం మంజూరు అవుతుంది. చిన్న వ్యాపారాలకు అవసరమైన ప్రారంభ మూలధనాన్ని సమకూర్చుకోవడంలో ఈ పథకం ఉపయోగపడుతోంది.

జాగ్రత్తగా ట్యాబ్లెట్లను బటానీల్లా తినేస్తున్నారా...?



తలనొప్పి, జ్వరం, ఎసిడిటీ వంటి సాధారణ సమస్యలకు డాక్టర్ సలహా లేకుండా మందులు వాడటం ఆరోగ్యానికి ప్రమాదకరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్వీయ వైద్యం వల్ల లక్షణాలు తాత్కాలికంగా తగ్గినా, అసలు వ్యాధి గుర్తించడంలో ఆలస్యం జరిగి సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. తలనొప్పి, జ్వరం, ఎసిడిటీ, ఒళ్లు నొప్పులు వంటి సాధారణ సమస్యలు వచ్చినప్పుడు చాలా మంది వైద్యుడిని సంప్రదించకుండా స్వయంగా మందులు కొనుగోలు చేసి వాడుతుంటారు. ఈ అలవాటు తాత్కాలిక ఉపశమనం కలిగించినప్పటికీ, దీర్ఘకాలంలో ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగించే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ముఖ్యంగా స్వీయ వైద్యం వల్ల అసలు వ్యాధి గుర్తించడంలో ఆలస్యం కావడంతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. ప్రతి మందు ఒక నిర్దిష్ట వ్యాధి లేదా పరిస్థితికి అనుగుణంగా వైద్యులు సూచిస్తారు. వ్యాధి కారణాన్ని తెలుసుకోకుండా అదే మందును పదేపదే వాడటం వల్ల లక్షణాలు కొంతవరకు తగ్గినా, అసలు సమస్య మాత్రం అలాగే కొనసాగవచ్చు.

ఫలితంగా వ్యాధి మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఆలస్యంగా గుర్తించబడే అవకాశమూ ఉంది. ఇప్పటికే ఇతర అనారోగ్యాలకు మందులు వాడుతున్న వ్యక్తులు వైద్యుల సలహా లేకుండా కొత్త మందులు తీసుకుంటే ఔషధాల మధ్య పరస్పర చర్యలు జరిగే అవకాశం ఉంటుంది. దీనివల్ల అలర్జీలు, కాలేయం లేదా మూత్రపిండాలపై ప్రభావం, ఇతర అనుకోని దుష్ప్రభావాలు తలెత్తవచ్చు. అందుకే వైద్యుడిని సంప్రదించే సమయంలో ప్రస్తుతం వాడుతున్న అన్ని మందులు, విటమిన్లు, ఆయుర్వేద లేదా మూలికా ఉత్పత్తుల వివరాలను తెలియజేయడం అవసరం. జలుబు, దగ్గు వంటి సాధారణ సమస్యలకు కూడా చాలామంది యాంటీబయాటిక్స్‌ను స్వయంగా వాడుతుంటారు. అయితే అవసరం లేకుండా యాంటీబయాటిక్స్ తీసుకోవడం లేదా వైద్యుడు సూచించిన పూర్తి కోర్సును పూర్తి చేయకపోవడం వల్ల యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ ఏర్పడుతుంది. దీంతో భవిష్యత్తులో వచ్చే ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడం కష్టతరమవుతుంది. చిన్నపాటి అసౌకర్యాలకు వెంటనే మందులపై ఆధారపడకుండా ముందుగా విశ్రాంతి, సరైన ఆహారం, తగినంత నీరు తీసుకోవడం వంటి చర్యలు తీసుకోవాలి.

అయితే సమస్య పదేపదే వస్తుంటే, తీవ్రంగా ఉంటే లేదా కొన్ని రోజులైనా తగ్గకపోతే తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.

తక్షణ శక్తినిచ్చే ఈ డ్రింక్ ఒక్కసారి ట్రై చేయండి



మనలో ఎంతో మంది విపరీత వేడితో ఇబ్బంది పడతారు. దీనిని క్షణాల్లో తగ్గించుకోవాలంటే ఈ డ్రింక్ తాగితే సరిపోతుంది. ఇది తాగితే, హెల్తీగా ఉంటారు. సత్తు పిండి డ్రింక్ రెసిపీకి కావలసిన పదార్థాలు: నాలుగు టేబుల్ స్పూన్స్ సత్తు పిండి, రెండు గ్లాస్ లు చల్లటి నీరు, రెండు టేబుల్ స్పూన్స్ బెల్లం పొడి, ఒక టేబుల్ స్పూన్ జీలకర్ర పొడి, పావు టేబుల్ స్పూన్ యాలకుల పొడి, ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం, రుచికి సరిపడా చిటికెడు ఉప్పు, నాలుగు ఐస్ క్యూబ్స్ ,తరిగి పెట్టుకున్న పుదీనా ఆకులను తీసుకోవాలి. సత్తు పిండి డ్రింక్ రెసిపీ తయారీ విధానం స్టెప్ 1 : ఒక గిన్నెలో సత్తు పిండిని తీసుకుని, దానిలో కొద్దిగా నీరు పోసి ఉండలు లేకుండా దీనిని మంచిగా కలుపుకోవాలి. ఆ తర్వాత దీనిలో కొద్దిగా చల్లటి నీటిని పోస్తూ మిక్స్ చెయ్యాలి. ఇంకా దీనిలో కొద్దిగా ఇప్పుడు బెల్లం కూడా పొడి వేసి మొత్తం కరిగేపోయే వరకు కలపాలి. సత్తు పిండి డ్రింక్ రెసిపీ తయారీ విధానం స్టెప్ 2 : ఒక టేబుల్ స్పూన్ యాలకుల పొడి, రుచికి సరిపడా ఉప్పు వేసి ఒకటికి రెండు సార్లు బాగా కలపాలి. ఇంకా దీనిలో మీరు కావాలనుకుంటే కొద్దిగా నిమ్మరసం కూడా వేసి ఈ టెస్ట్ ను ఎక్కువ పెంచుకోవచ్చు. ఇంకా దీనిలో నాలుగు పుదీనా ఆకులు కూడా వేసి కలిపితే ఫ్రెష్ గా ఉంటుంది. సత్తు పిండి డ్రింక్ రెసిపీ తయారీ విధానం స్టెప్ 3 : ఇంకా ఈ గ్లాస్‌లో నాలుగు ఐస్ క్యూబ్స్ వేసి సత్తు పిండి డ్రింక్ పోయాలి. దీని పైన అర టేబుల్ స్పూన్ యాలకుల పొడి చల్లితే రుచి అద్భుతం అని చెప్పాలి. ఇంకా ఇలా తయారు చేసుకున్న తరవాత దీనిని చల్లగా తాగితే అబ్బబ్బా సూపర్ అంటూ తాగుతారు. మీరు దీనిని ఉదయం పూట టిఫిన్ తో పాటు దీనిని తీసుకోవచ్చు ఇంకా స్నాక్ టైమ్‌లో కూడా తాగొచ్చు.

ఈ సాల్ట్ ఎంత ప్రమాదమో తెలుసా..?



నేటి ఆధునిక జీవనశైలిలో ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్ తినడం ఒక అలవాటుగా మారిపోయింది. నూడుల్స్, ఫ్రైడ్ రైస్, సూప్స్, మంచూరియా వంటి చైనీస్ వంటకాలకు ఆ ప్రత్యేకమైన కరకరలాడే రుచిని, మంచి సువాసనను అందించడానికి ఒక ప్రత్యేకమైన సాల్ట్‌ను ఉపయోగిస్తారు.

దానినే మనం అజినోమోటో లేదా చైనా ఉప్పు అంటాం. సైంటిఫిక్ భాషలో దీనిని మోనోసోడియం గ్లూటామేట్ (ఓఊ) అంటారు. అయితే, అజినోమోటో తింటే హార్ట్ ఎటాక్ వస్తుందని, బీపీ పెరుగుతుందని, మెదడు పాడవుతుందనే ప్రచారాలు ఎప్పటి నుంచో ఉన్నాయి. నాడీ వ్యవస్థ, మెదడుపై ప్రభావం: చైనీస్ వంటకాల్లో వాడే అజినోమోటో మానవ నాడీ వ్యవస్థను (ఔవతీలనీబీబ ూఎబబివఎ) తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఇందులోని గ్లుటామిక్ యాసిడ్ మెదడులో సమాచారాన్ని చేరవేసే న్యూరోట్రాన్స్‌మిటర్‌గా పనిచేస్తుంది. మనం తింటున్న ఆహారం ద్వారా ఈ యాసిడ్ శరీరంలో విపరీతంగా ఎక్కువైతే, అది మెదడు పనితీరును దెబ్బతీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. విపరీతమైన ఆకలి, ఊబకాయం:

అజినోమోటోకు ఒక ప్రత్యేకమైన గుణం ఉంది. ఇది నాలుకపై ఉండే రుచి గ్రంథులను ఉత్తేజపరచడమే కాకుండా, మన ఆకలిని విపరీతంగా పెంచుతుంది. దీనివల్ల కడుపు నిండినప్పటికీ మళ్లీ మళ్లీ తినాలనే కోరిక కలుగుతుంది. ఇలా పదే పదే జంక్ ఫుడ్స్ తినడం వల్ల శరీరంలో క్యాలరీలు పెరిగిపోయి, వేగంగా బరువు పెరగడం, ఊబకాయం (ూఎవబతిబిఎ) వంటి సమస్యలు వస్తాయి.

రక్తహీనతను దూరం చేసి సాంప్రదాయ వంటకం



పాతకాలం నాటి తెలంగాణా సాంప్రదాయ ఈ వంటకం గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఈ తియ్యటి వంటకం మీరు తింటే మళ్ళీ మళ్ళీ తింటారు. అలాగే రక్తహీనతను దూరం చేస్తుంది. మీరు కూడా మీ ఇంట్లో తప్పక ట్రై చేయండి. మీరు ఈ తీపి వంటకం తింటే, ఆరోగ్యంగా ఉంటారు. పాతకాలం నాటి తెలంగాణా సాంప్రదాయ ఈ వంటకం గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఈ తియ్యటి వంటకం మీరు తింటే మళ్ళీ మళ్ళీ తింటారు. అలాగే రక్తహీనతను దూరం చేస్తుంది. మీరు కూడా మీ ఇంట్లో తప్పక ట్రై చేయండి. మీరు ఈ తీపి వంటకం తింటే, ఆరోగ్యంగా ఉంటారు. తెలంగాణ సాంప్రదాయ వంటకం బెల్లం పాశానికి కావలసిన పదార్థాలు : రెండు కప్పుల బియ్యం, కప్పున్నర బెల్లం తురుము , ఒక కప్పుల పాలను తీసుకోవాలి, రెండు టేబుల్ స్పూన్స్ నెయ్యి, ఒక టీ స్పూన్ యాలకుల పొడి, 5 జీడిపప్పు, 5 కిస్మిస్ లు రెడీ చేసి పెట్టుకోవాలి. మీ వీటిని వేరు వేరుగా తీసుకోవాలి. దీని కోసం ఎక్కువ టైం పెట్టాల్సిన అవసరం లేదు కొద్ది నిముషాల్లోనే అవుతుంది. ముందుగా బియ్యాన్ని బాగా ఉడికించాలి : ముందుగా రెండు కప్పుల బియ్యాన్ని తీసుకుని నీటితో కడిగి బాగా ఉడికించాలి. అయితే, మరి మెత్తగా కాకుండా వీటిని బాగా ఉడికించుకోవాలి.

టాలీవుడ్‌లో సాక్షి మడోల్కర్ జోరు.....



మోగ్లీ' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన నటి సాక్షి మడోల్కర్, టాలీవుడ్‌లో వరుస అవకాశాలు దక్కించుకుంటూ దూసుకుపోతున్నారు. ఇప్పటికే శ్రీవిష్ణు, రామ్ అబ్బరాజు కాంబోలో రాబోతున్న చిత్రంలో ఛాన్స్ కొట్టేసిన ఈ బ్యూటీ, తాజాగా మరో క్రేజీ ఆఫర్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతున్న లేటెస్ట్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో ఆమె హీరోయిన్‌గా ఎంపికయ్యారు. సాక్షి మడోల్కర్ పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ప్రత్యేక పోస్టర్‌ను షేర్ చేస్తూ ఈ కన్ఫర్మేషన్ ఇచ్చారు. అనిల్ కుమార్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 42గా సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ఇప్పటికే పూజా కార్యక్రమాలు ఘనంగా పూర్తి చేసుకున్న ఈ సినిమా, త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. సిద్ధు సరసన నటిస్తుండటంతో సాక్షి కెరీర్‌కు ఈ ప్రాజెక్ట్ ప్లస్ కానుందని నెట్టింట చర్చ సాగుతోంది.

నేను నా హద్దులను ఎప్పటికీ దాటను!



కోలీవుడ్ యంగ్ బ్యూటీ దర్శా గుప్తా బుల్లితెర సీరియల్స్ ద్వారా నటిగా ఎంట్రీ ఇచ్చి, తన నటనతో ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్నారు. ఆ తర్వాత సినిమాలపై ఉన్న ఆసక్తితో 'రుద్ర తాండవం' అనే యాక్షన్ థ్రిల్లర్ చిత్రంతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి, ఓమై గోస్ట్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం యోగిబాబు సరసన 'మెడికల్ మిరాకిల్' చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ పొలిటికల్ కామెడీ డ్రామా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ మూవీ షూటింగ్‌లో ఫుల్ బిజీ అయిపోయాన దర్శా, సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. తన హాట్ ఫొటోలను షేర్ చేస్తూ నెట్టింట నిత్యం వార్తల్లో నిలుస్తుంటారు. ఈ క్రమంలోనే ఆమె పోస్ట్ చేసే కొన్ని హాట్ ఫొటోలు వైరల్ కాగా.. హద్దులు మీరుతోందంటూ నెటిజన్ల నుంచి విమర్శలు వచ్చాయి. తాజాగా ఈ విమర్శలపై దర్శా గుప్తా స్పందిస్తూ నెటిజన్లకు గట్టి కౌంటర్ ఇచ్చారు. "నాసోషల్ మీడియాలో ఉన్న అభిమానులు నాకు సొంత కుటుంబం లాంటివారు. వారు నా పుట్టినరోజున లేదా ఇతర ప్రత్యేక రోజుల్లో శుభాకాంక్షలు చెబుతారని, నాతో నేరుగా మాట్లాడతారని అనుకున్నాను. నేను సోషల్ మీడియాలో చేరడానికి ఏకైక కారణం ఇదేనని మురుగన్ స్వామి సాక్షిగా చెబుతున్నాను" అని అన్నారు. అలాగే "ఈ ప్రపంచంలో నావెనుక ఏం జరుగుతుందో నాకు తెలియదు. మాఅమ్మ నేర్పించిన పద్ధతులు, విలువల ప్రకారమే నేను జీవిస్తున్నాను. నేను సెక్సీ ఫొటోలు పోస్ట్ చేయవచ్చు.. కానీ నాకు కొన్ని స్పష్టమైన హద్దులు ఉన్నాయి. ఎంత డబ్బు, కీర్తి వచ్చినా నేను ఆ హద్దులను ఎప్పటికీ దాటను. నన్ను విమర్శించినంత మాత్రాన నేనేమీ బాధపడను" అంటూ దర్శా గుప్తా చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఆమె చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

పాన్ ఇండియాగా 'ఇంద్ర పుత్ర'...



ఇటీవలే 'చెన్నై లవ్‌స్టోరీ'తో ప్రేక్షకుల్ని పలకరించారు కిరణ్ అబ్బవరం. ఇప్పుడాయన హీరోగా ఓ పాన్ ఇండియా సినిమాని ప్రకటించారు. 'ఇంద్రపుత్ర: ఫస్ట్ చాప్టర్' పేరుతో తెరకెక్కనున్న ఈ చిత్రానికి శ్రీకాంత్ పుప్పాల దర్శకత్వం వహిస్తున్నారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా నిర్మిస్తున్నారు. ఈ సినిమాని సోమవారం అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్మాత ప్రేరణ అరోరా మాట్లాడుతూ.. "మన పురాణాల్లో ధర్మానికి.. అధర్మానికి మధ్య జరిగే పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఇప్పటి ట్రెండ్‌కు తగిన మేకింగ్‌తో ఈ సినిమాని నిర్మిస్తున్నాం. దీనితో మేము ఓ సరికొత్త సినిమాటిక్ వరల్డ్‌ని సృష్టించబోతున్నాం. కిరణ్ ఇందులో ఓ శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారు. భాషలకు అతీతంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా దీన్ని ముస్తాబు చేయనున్నాం. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అక్టోబరు నుంచి రెగ్యులర్ చిత్రీకరణ మొదలవుతుంది. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది" అన్నారు.

ఆకట్టుకుంటున్న 'ఐయామ్ గేమ్' ఫస్ట్ సింగిల్



మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న సరికొత్త స్టైలిష్ యాక్షన్ స్పోర్ట్స్ థ్రిల్లర్ 'ఐయామ్ గేమ్'. నహాస్ హిదాయత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కాయదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఆంటోని వర్గీస్, సంయుక్త విశ్వనాథన్, మైస్విన్ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. వేఫేరర్ ఫిలిమ్స్ బ్యానర్‌పై దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ స్వరాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 20న ఓణం పండుగ సందర్భంగా థియేటర్లలో విడుదల చేసేందుకు సిద్ధం చేస్తున్నారు. ఇక సినిమా విడుదల టైమ్ దగ్గర పడటంతో.. తాజాగా మ్యూజికల్ జర్నీని స్టార్ట్ చేశారు. ఇందులోని మొదటి పాట 'ఎవరే నువ్వే నాకేమవుతావే'ను విడుదల చేశారు. ఈ పాటలో దుల్కర్ సల్మాన్, కాయదు లోహర్ మధ్య చూపించిన అనురాగం, వారి సైగలు ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకుంటున్నాయి. "ప్రతి కాలంలోనూ ఆ రంగులంటే చాలా ఇష్టం" అనే క్యాప్షన్‌ను జత చేసి ఈ పాటను వదిలారు.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com